Crime News

# క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక - 255 పేజీలు - 08 సోమవారం 10 ఆగస్టు 2026






# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు

జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా

అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య

మిగతా 2లో.



### స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా'


# కొత్త శక్తినిచ్చింది

క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని

ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా

ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు.ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం

మిగతా 2లో.

# మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లగా ఘటన

పోలీసుల సమక్షంలోనే దాడి జరిగిందని మమత ఆరోపణ

దాడిని ఖండించిన బీజేపీ, తమకు సంబంధం లేదని వెల్లడి

మరణాన్ని రాజకీయం చేస్తున్నారంటూ మమతపై సువేందు అధికారి విమర్శ



పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.

మిగతా 2లో.

### పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి

# కేసీఆర్ పరామర్శ..



రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత

నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ

హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత

సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం

పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా

మిగతా 2లో.

### రాజమండ్రి ఘటనలో గాయపడిన

# ప్రియాంక మృతి

సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం

మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు

ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్



రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర

మిగతా 2లో.

# క్షేత్రస్థాయిలో పర్యటించాలి

~~మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు~~

~~14 రోజుల్లో 40 లక్షల కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు~~

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ




2లో.

# బస్సు-లారీ ఢీ..

## 35 మందికి గాయాలు!

పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం

బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు



2లో.

# నేటితో సర్ ఆఖరు

హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?.. ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!

సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా

సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు

సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం

ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా




2లో.

# గిరిజన అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

“సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. ‘నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?’ అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది..“ అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు ‘అనే నేను‘ పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

### గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. “అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి“ అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు



(ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

**మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. ‘జల్ జీవన్ మిషన్‘ కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు.

విద్య: ‘తల్లికి వందనం‘ కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‘ ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు.

వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. ‘సంజీవని‘ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.

**జీవో నెంబర్ 3 పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. “ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం“ అని భరోసా ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు ‘అతిథి గృహం‘గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి ‘వికసిత్ భారత్‘, ‘స్వర్ణాంధ్రప్రదేశ్‘ లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

**మొదటిపేజీ తరువాయి**



సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మమతా బెనర్జీ కారుపై రాళ్ల దాడి

**మొదటిపేజీ తరువాయి**

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జు కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జు, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. “చోర్ భగావో“ (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.

ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. “కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది“ అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు. ఈ ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు. అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.

ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి

హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం

జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (హ×=) కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# రాజమండ్రి ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

**మొదటిపేజీ తరువాయి**

వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు.

అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్బందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణలోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

### మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు

రాజమండ్రిలో కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 20 లక్షల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తాను ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్షించానని గుర్తుచేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న వారికి కఠిన శిక్ష పడేలా బలమైన సెక్షన్లు నమోదు చేయాలని సూచించారు.

## బస్సులారీ ఢీ.. 35 మందికి గాయాలు!

**పామిడి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం**

**ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం**

**బ్రిడ్జిపై నుంచి కిందకు పడిన వాహనాలు**



పామిడి మండలంలోని పొగరూరు గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ బస్సు, ఐచర్ లారీ ఢీకొనడంతో అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది ప్రయాణికులు గాయపడగా.. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు సుమారు 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో పొగరూరు సమీపంలోని 44వ జాతీయ రహదారిపైకి చేరుకుంది. అదే సమయంలో వచ్చిన ఐచర్ లారీని బస్సు ఢీకొట్టింది. దీంతో రెండు వాహనాలు అదుపుతప్పి బ్రిడ్జిపై నుంచి కిందకు పడిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు భయాందోళనకు గురై కేకలు వేయడంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. **క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం 35 మంది ప్రయాణికులకు చికిత్స అందించగా.. 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. **క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్లు**ప్రమాద తీవ్రతకు రెండు వాహనాల క్యాబిన్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇద్దరు డ్రైవర్లు క్యాబిన్లలో ఇరుక్కుపోవడంతో పోలీసులు, సహాయక సిబ్బంది గ్యాస్ కట్టర్ల సాయంతో వాహన భాగాలను తొలగించి వారిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను కూడా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు.

**నిద్రమత్తే కారణమా?**

అతివేగంగా ప్రయాణించడం, డ్రైవర్లు నిద్రమత్తులోకి వెళ్లడం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ప్రమాదంలో ఎవరూ మృతి చెందలేదని, క్షతగాత్రులందరికీ వైద్య చికిత్స అందుతున్నట్లు సమాచారం.

## స్వాతంత్ర్య పోరాటానికి ‘క్విట్ ఇండియా‘ కొత్త శక్తినిచ్చింది

**మొదటిపేజీ తరువాయి**

మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే“ అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, ‘డూ ఆర్ డై‘ (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. ‘డూ ఆర్ డై‘ నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ‘క్విట్ ఇండియా‘ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ ‘డూ ఆర్ డై‘ అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది.

## క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం‘ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు నేరుగా వివరించే ఈ కార్యక్రమం ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. గడిచిన 14 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు 40.74 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలుసుకుని రికార్డు సృష్టించాయి. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3.53 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ‘సూపర్ సిక్స్‘ హామీల అమలు తీరును, ఇతర సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన పార్టీ శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా పర్యటించాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ విజయాలను వివరించాలని స్పష్టం చేశారు. క్లస్టర్, మండల స్థాయి నాయకులను ఫోకస్ బూత్‌లకు అనుసంధానించి, సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో సమష్టిగా పాల్గొంటున్నారని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పటిష్ఠం చేయాలని టీడీపీ భావిస్తోంది.

Crime News
క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక



# చెరువులు, వాగుల ఆక్రమణలు

## వరదలకు అసలు కారణం ఎవరు?

### ప్రకృతి విపత్తా.. మనిషి చేసిన తప్పిదమా?

**వర్షం కురవడం ప్రకృతి సహజం. వర్షపు నీరు ప్రవహించడం కూడా సహజమే. కానీ ఆ నీరు వెళ్లాల్సిన దారులు కనిపించకుండా పోయినప్పుడు మాత్రం వరదలు విపత్తుగా మారతాయి. పట్టణాలు, గ్రామాల్లో ప్రతి వర్షా కాలంలో రోడ్లు జలమయం కావడం, ఇళ్లు నీట మునగడం, రాకపోకలు స్తంభించడం చూస్తూనే ఉన్నాం. దీనికి భారీ వర్షాలే కారణమని చెప్పడం సులభం. కానీ అసలు ప్రశ్న ఏమిటంటే... వర్షపు నీటికి సహజంగా ఉన్న మార్గాలను మనమే మూసివేశామా?**

ఎడిటోరియల్

చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఒక ప్రాంతానికి సహజమైన నీటి పారుదల వ్యవస్థ. వర్షం పడినప్పుడు నీటిని నిల్వ చేయడం, అదనపు నీటిని మరో ప్రాంతానికి మళ్లించడం వీటి ప్రధాన ఉద్దేశం. ఒకప్పుడు గ్రామాల అభివృద్ధి చెరువుల చుట్టూనే ఉండేది. కానీ కాల క్రమేణా పట్టణీకరణ పెరగడంతో చెరువు శిఖం భూములు, వాగుల పరివాహక ప్రాంతాలు, కాలువల మార్గాలు ఆక్రమణలకు గురయ్యాయి. ఇళ్ల నిర్మాణం, వ్యాపార సముదాయాలు, రహదారులు, ఇతర నిర్మాణాల కోసం నీటి ప్రవాహ మార్గాలను కుదించడం వల్ల చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షపు నీటికి దారి లేకపోతే అది ఎక్కడికి వెళుతుంది? చివరకు రోడ్లపైకి, ఇళ్లలోకి, పంట పొలాల్లోకి చేరుతుంది. అప్పుడు ప్రకృతిని నిందించడం ఎంతవరకు సమంజసం?

**చెరువు కేవలం నీటి నిల్వ కాదు**

చెరువు అంటే కేవలం సాగునీటి వనరు కాదు. అది ఒక ప్రాంతానికి సహజమైన వరద నియంత్రణ వ్యవస్థ. భారీ వర్షం వచ్చినప్పుడు కొంత నీటిని చెరువు స్వీకరిస్తుంది. చెరువులు ఆక్రమణలకు గురైతే వాటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. ఫలితంగా కొద్దిసేపు కురిసిన భారీ వర్షానికే చెరువులు నిండిపోయి నీరు బయటకు పొంగే ప్రమాదం పెరుగుతుంది. ఇదే పరిస్థితి వాగుల విషయంలోనూ కనిపిస్తోంది. వాగు ప్రవహించే మార్గంలో నిర్మాణాలు జరిగితే నీరు తన సహజ మార్గాన్ని వదిలి ప్రత్యామ్నాయ మార్గాన్ని వెతుక్కుంటుంది. ఆ ప్రత్యామ్నాయ మార్గం మనిషి నివాస ప్రాంతం అయితే నష్టం తప్పదు.

**బాధ్యత ఎవరిది?**

చెరువులు, వాగుల ఆక్రమణలకు కేవలం ఆక్రమణదారులనే నిందించడం సరిపోదు. అక్రమ నిర్మాణాలు ఎలా జరిగాయి? అనుమతులు ఎవరు ఇచ్చారు? నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన వ్యవస్థ ఎక్కడ విఫలమైంది? అనే ప్రశ్నలకు కూడా సమాధానం కావాలి. ప్రజలు కూడా బాధ్యత వహించాలి. ప్రభుత్వ భూమి, చెరువు భూమి, వాగు పరిధిలో స్థలం లభిస్తే చాలు నిర్మాణం చేసేయాలనే ఆలోచన ప్రమాదకరం. భవిష్యత్తులో తమ పిల్లలు ఎదుర్కొనే సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి.

**వరదల తర్వాత కాదు.. ముందే చర్యలు**

ప్రతి ఏడాది వర్షాలు వచ్చిన తర్వాత అధికారులు హడావుడిగా కాలువలు శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, నీరు తొలగించడం వంటి తాత్కాలిక చర్యలు చేపడుతున్నారు. ఇవి అవసరమే. కానీ శాశ్వత పరిష్కారం కాదు.

ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు, వాగులు, కాలువల పూర్తి మ్యాపింగ్ చేయాలి. వాటి అసలు హద్దులను గుర్తించి, ఆక్రమణలను చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా తొలగించాలి. వర్షపు నీరు వెళ్లే సహజ మార్గాలను పునరుద్ధరించాలి. చెరువుల పూడిక తీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అంతేకాదు.. కొత్తగా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే సమయంలో భవిష్యత్తులో వర్షపు నీటి ప్రవాహంపై ప్రభావం ఏమిటన్నది తప్పనిసరిగా పరిశీలించాలి. అభివృద్ధి అవసరమే కానీ, ప్రకృతి మార్గాలను ధ్వంసం చేసి చేసే అభివృద్ధి చివరకు విధ్వంసానికే దారితీస్తుంది.

**ప్రకృతిని నిందించే ముందు మనల్ని మనం ప్రశ్నించుకోవాలి**

వాతావరణ మార్పుల కారణంగా భారీ వర్షాలు పెరగవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు భవిష్యత్తులో మరింత పెరగవచ్చు. ఈ వాస్తవాన్ని అంగీకరించి పట్టణ ప్రణాళికలను మార్చుకోవాలి.వరదలు వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం కంటే వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వానికి తక్కువ ఖర్చుతో కూడిన, ప్రజలకు సురక్షితమైన మార్గం. చెరువులు, వాగులు, కాలువలను కాపాడటం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం కాదు.. మన పట్టణాలను, మన గ్రామాలను, మన భవిష్యత్తును కాపాడటం. అందుకే ఇకనైనా ప్రతి భారీ వర్షం తర్వాత "ఇంత వర్షం ఎప్పుడూ పడలేదు" అని చెప్పడం కాకుండా... "వర్షపు నీరు వెళ్లాల్సిన దారిని మనం ఎందుకు కాపాడుకోలేకపోయాం?" అని ప్రశ్నించుకోవాలి.

వరదలకు వర్షం కారణం కావచ్చు.. కానీ వరద నష్టానికి మన నిర్లక్ష్యం కారణం కాకూడదు.



ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170

# "అరణ్య హృదయ స్పందన-సింహగర్జన"



**ఆగస్టు 10... ప్రపంచ సింహాల దినోత్సవం**

**ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యం సింహాల తగ్గుతున్న జనాభాపై ప్రపంచ దృష్టిని సారించడం, వాటి నివాస ప్రదేశాలను కాపాడటం, అక్రమ వేటను నియంత్రించడం, ప్రజల్లో అవగాహన పెంచడం. సింహాలు ఒకప్పుడు యూరప్ దక్షిణ భాగం, మధ్య ప్రాచ్యం, ఆసియా, ఆఫ్రికా ఖండాల విస్తార ప్రాంతాల్లో సంచరించేవి. 10,000 సంవత్సరాల క్రితం సింహాల విస్తృతి ప్రపంచంలో అతి విస్తారమైనదిగా ఉండేది. కానీ మానవ జనాభా పెరుగుదల, భూభాగ ఆక్రమణ,**

**ప్రపంచ సింహాల దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. అరణ్యానికి రాజుగానే కాక శౌర్యం, ధైర్యం, మహోన్నతానికి ప్రతీకగా నిలిచిన సింహాన్ని రక్షించాలనే సంకల్పాన్ని గుర్తుచేసే ఈ దినోత్సవం 2013లో నేషనల్ జియోగ్రాఫిక్ అన్వేషకులు డెరెక్ జౌబర్ట్ మరియు బేవర్లీ జౌబర్ట్ ప్రారంభించిన "బిగ్ క్యాట్ ఇనిషియేటివ్"లో భాగంగా ఆవిర్భవించింది.**

**వేట, పర్యావరణ మార్పుల కారణంగా అవి క్రమంగా తగ్గిపోతూ, నేటికి కేవలం ఆఫ్రికా సబ్ సహారా ప్రాంతాలు, భారత దేశంలోని గుజరాత్ రాష్ట్ర గిర్ అరణ్యం, కొన్ని రక్షిత ప్రాంతాల్లో మాత్రమే మిగిలాయి.**

గత 100 సంవత్సరాల్లో సింహాల నివాస భూభాగం 90% వరకు నష్టపోగా, గత 20 ఏళ్లలో సింహాల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా సుమారు 40% తగ్గిపోయింది. 2023 నాటికి ఆఫ్రికాలో సుమారు 20,000 సింహాలు మాత్రమే మిగిలి ఉండగా, ఆసియా సింహాలు కేవలం గిర్ అరణ్యంలో 675 మాత్రమే ఉన్నాయని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. సింహాల పుట్టినపుడు జీవించే అవకాశం కేవలం 50% మాత్రమే ఉండటం, వాటి రక్షణను మరింత క్లిష్టం చేస్తోంది. ఈ క్షీణతకు ప్రధాన కారణాలు నివాస ప్రదేశాల నష్టం, మానవ-వన్యప్రాణి ఘర్షణ, అక్రమ వేట, ఆహార కొరత, పశువుల ద్వారా వ్యాపించే రిండర్ పెస్ట్, డిస్టెంపర్ వంటి వ్యాధులు. వ్యవసాయం, పట్టణీకరణ, గనుల తవ్వకం కారణంగా పచ్చిక మైదానాలు, అటవీ ప్రాంతాలు తగ్గిపోవడం సింహాల సంచారానికి అడ్డంకి అయింది. పశువులను దాడి చేసినందుకు గ్రామస్థులు సింహాలను చంపడం మానవ-సింహ ఘర్షణలను పెంచింది. చర్మం, ఎముకలు, గోర్లు కోసం జరుగుతున్న అక్రమ వేట సింహాల ప్రాణాలకు భయంకర ముప్పుగా మారింది.

సింహం పర్యావరణ సమతుల్యంలో కీలక పాత్ర పోషించే "కీ స్టోన్ స్పీసీస్". ఆహార శృంఖలలో అగ్రస్థానంలో ఉండి మృగాల సంఖ్యను నియంత్రించడం ద్వారా పచ్చిక మైదానాలు, అటవీ వ్యవస్థలు సమతుల్యంగా ఉంచుతుంది. సింహాల సంఖ్య తగ్గిపోతే ఈ సమతుల్యం కూలిపోవడంతో పర్యావరణ సంక్షోభం తలెత్తుతుంది. సింహం కేవలం ఒక జంతువు మాత్రమే కాదు, మానవ నాగరికతలో అపూర్వమైన సాంస్కృతిక స్థానం కలిగిన ప్రతీక. భారతీయ సంస్కృతిలో విష్ణువు నరసింహావతారం ధర్మ రక్షణకు చిహ్నం. దుర్గాదేవి సింహ వాహనంగా శక్తి, ధైర్యానికి ప్రతీక. అశోక స్తంభంలోని నాలుగు సింహాల శిల్పం భారత జాతీయ చిహ్నంగా సత్యం, ఏకత్వం, శక్తిని ప్రతిబింబిస్తుంది. కాకతీయుల రామప్ప ఆలయం, హంపి శిల్పాలు, ఖజురాహో గోపురాలు, ఇతర శిల్పకళా కృతుల్లో సింహం శౌర్య చిహ్నంగా అంకితమై ఉంది.

సింహాల రక్షణ కోసం అనేక దేశాలు, సంస్థలు కృషి చేస్తున్నాయి. భారత దేశంలో 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద గిర్ సింహాల రక్షణ కఠినంగా అమలు అవుతోంది. గుజరాత్ ప్రభుత్వం పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు, అగ్ని నియంత్రణ, నీటి వనరుల అభివృద్ధి వంటి చర్యలు చేపడుతోంది. ఆఫ్రికాలో లయన్ రికవరీ ఫండ్, బోర్న్ ఫ్రీ ఫౌండేషన్, పాంథెరా వంటి సంస్థలు నివాస ప్రదేశాల పునరుద్ధరణ, అక్రమ వేట నిరోధం, స్థానిక సమాజాల భాగస్వామ్యం పెంపు కోసం కృషి చేస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో CITES కింద సింహ భాగాల వాణిజ్య నియంత్రణ, IUCN "Vulnerable" జాబితాలో చేర్చడం వంటి చర్యలు చేపట్ట బడ్డాయి. పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక గ్రామస్థులకు సింహాల రక్షణతో ఉపాధి కల్పించడం, మానవ-సింహ ఘర్షణలను తగ్గించడంలో సహకరిస్తోంది.

సింహాల గర్జన భవిష్యత్తులోనూ అరణ్యాలను నింపాలంటే ప్రభుత్వాలు, పర్యావరణ సంస్థలు, శాస్త్రవేత్తలు, స్థానిక సమాజాలు, ప్రతి పౌరుడు సమన్వయంతో పనిచేయాలి. సింహాన్ని రక్షించడం అంటే కేవలం ఒక జాతిని కాపాడటం కాదు—భూమి పర్యావరణ సమతుల్యాన్ని, మానవ నాగరికత గౌరవాన్ని, భవిష్యత్తు తరాల జీవనాధారాన్ని కాపాడటం. సింహం గర్జన నిలిస్తే అది కేవలం అరణ్యపు నిశ్శబ్దం మాత్రమే కాదు, ప్రకృతి గుండె చప్పుడే ఆగిపోవడం. అందువల్ల ప్రపంచ సింహాల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చేయవలసింది ఒక్కటే—సింహాన్ని, దాని నివాసాన్ని, దాని గౌరవాన్ని రక్షించడం మన అందరి బాధ్యత.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...
9440595494

# ఇంధన భద్రతకు బయోఫ్యుయల్స్ ఊతం

## (10 ఆగష్టు "ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం" సందర్భంగా)

బయోఫ్యుయల్' లేదా 'జీవ ఇంధనం' అనే పదం 'బయోమాస్' నుంచి ఆవిర్భవించింది. జంతు వ్యర్థాలు, వ్యవసాయ అవశేషాలు, మొక్కలు, ఆల్గేలతో పాటు పునరుత్పాదక జీవ వనరుల నుండి ఉత్పత్తి చేసిన ఇంధనాలను "బయో ఫ్యుయల్స్" లేదా "జీవ ఇంధనాలు" అంటాం. సౌర, పవన, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సవాళ్లకు సరైన సమాధానంగా జీవ ఇంధనాలు పరిష్కారాలను అందిస్తున్నాయి. జీవ ఇంధనాల్లో ముఖ్యమైనదిగా 'బయోడీజిల్'ను గుర్తిస్తున్నారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వులు వంటి పునరుత్పాదక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన ద్రవ ఇంధనమే బయోడీజిల్ అని పిలువబడుతున్నది. పెట్రోల్ లేదా డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా బయోడీజిల్ వాడబడుతున్నది. చక్కెర, స్టార్చ్, కూరగాయల నూనె, ఆల్గల్ బయోఫ్యుయల్, బయోబ్యుటనాల్, వుడ్ - పెల్లెట్ ఫ్యుయల్, జంతువుల కొవ్వుల లాంటి ఆహార వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన బయో ఇంధనాల్లో బయోడీజిల్, బయో ఇథనాల్ (ఆల్కహాల్), బయోగ్యాస్, బయోహైడ్రోజన్, కూరగాయల నూనె, బయోఈథర్, బయోమాస్ లాంటివి వస్తాయి. జీవ ఇంధనాల ప్రాధాన్యం పట్ల అవగాహన కలిగించడానికి ప్రతి ఏటా 10 ఆగస్టు రోజు "ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం (వరల్డ్ బయోఫ్యుయల్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

**బయోఫ్యుయల్స్ తయారీ కేంద్రంగా యూఎస్:**

నేడు అమెరికా అతి పెద్ద బయో ఇంధన ఉత్పత్తిదారుగా నిలుస్తున్నది. బయో ఇంధనాలకు భారతదేశంలో ఆశాజనకమైన ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. వాతావరణ ప్రతికూల మార్పులు, హరిత గృహ వాయు ఉద్గారకాలను తగ్గించడానికి శిలాజ ఇంధనాలకు తగిన ప్రత్యామ్నాయంగా బయోఫ్యుయల్స్ నిలుస్తున్నాయి. జీవ ఇంధనాలను రవాణా, హీటింగ్, విద్యుత్తు ఉత్పత్తులకు ఉపయోగిస్తున్నారు. వ్యవసాయ లేదా పరిశ్రమల వ్యర్థాలు, వ్యాపారాలు, మునిసిపాలిటీల నుంచి ఉత్పన్నం అవుతున్న సేంద్రీయ వ్యర్థాల నుంచి బయో ఇంధనాలను తయారు చేయడం వల్ల వాతావరణ సానుకూల మార్పులకు కూడా అవకాశం ఉంటుంది. శిలాజ ఇంధనాలతో పోల్చితే పర్యావరణ హిత ప్రత్యామ్నాయ ఇంధనాలుగా జీవ ఇంధనాలను వాడకం క్రమంగా పెరుగుతోంది.



**పలు రకాల జీవ ఇంధనాలు - ప్రధాన ప్రయోజనాలు:**


సాంప్రదాయ బయో ఫ్యుయల్స్ వనరులుగా చక్కెర, కూరగాయల నూనెలు, జంతు కొవ్వులు వాడడం అనాదిగా జరుగుతున్నది. మొదటి తరం బయోఫ్యుయల్స్‌గా బయోడీజిల్, వెజిటెబుల్ ఆయిల్, బయోమాస్ వినియోగం జరుగుతున్నది. రెండవ తరం బయోఫ్యుయల్స్‌గా వ్యవసాయ లేదా ఇతర వ్యర్థాల నుంచి తయారు చేస్తున్న ఇథనాల్, బయోడీజిల్ లాంటివి వాడబడుతున్నాయి. మూడవ తరం బయోఫ్యుయల్స్‌లో ఆల్గేల నుంచి తయారు చేసే బ్యుటనాల్, నాలుగవ తరంలో జెనెటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో తయారు చేసే జీవ ఇంధనాలు వస్తాయి. జీవ ఇంధనాలను రవాణా, విద్యుత్తు ఉత్పత్తి, హీటింగ్ (వుడ్ పెలెట్స్), పరిశ్రమలు, ఏవియోషన్(బయో జెట్ ఫ్యుయల్), వ్యవసాయం (బయో మాస్), సముద్ర రవాణా (బయో డీజిల్/ఇథనాల్) లాంటి రంగాలు వినియోగిస్తున్నాయి. పునరుత్పాదక, కార్బన్ లేదా గ్రీన్ హౌజ్ వాయు ఉద్గార రహిత, శక్తి భద్రత కలిగిన, వ్యర్థాల వినియోగం, ఉద్యోగ కల్పన, అందుబాటులో వనరులు, ఆర్థికాభివృద్ధి లాంటి పలు ప్రయోజనాలను కల్పిస్తున్న జీవ ఇంధనాలను ప్రోత్సహించాల్సిన అగత్యం ఏర్పడిందని గమనించాలి.

శిలాజ ఇంధనాలతో పోల్చితే వాతావరణ సానుకూల జీవ ఇంధనాల ఉత్పత్తి పట్ల ప్రభుత్వాలు చొరవ తీసుకోవలసి ఉన్నది. తరగని ఇంధన వనరులతో పాటు బయో ఫ్యుయల్స్ వాడకాన్ని, ఉత్పత్తులను పెద్ద ఎత్తున చేపట్టవలసి ఉన్నది వ్యవసాయ వ్యర్థాలను సాగు క్షేత్రాల్లో కాల్చడానికి బదులుగా బయో ఫ్యుయల్స్ తయారీలకు వినియోగించడం సముచితంగా ఉంటుందని గమనిద్దాం, భారత్‌లో కూడా పెద్ద ఎత్తున జీవ ఇంధనాలను ఉత్పత్తి చేద్దాం.

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700047

# పిల్లల ఆరోగ్య రక్షణకు సమష్టి యజ్ఞం... జాతీయ నులిపురుగుల నిర్మూలనం

**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 10న దేశ వ్యాప్తంగా పాటించబడే ఒక సమగ్ర ఆరోగ్య యజ్ఞం. ఇది కేవలం ఒక ప్రభుత్వ ప్రణాళిక మాత్రమే కాదు, భవిష్యత్ తరాల ఆరోగ్య భద్రతకు పునాది వేసే జాతీయ సంకల్పం. పేగుల్లో నివసించే నులి పురుగులు లేదా పరాన్న జీవులు పిల్లల ఆరోగ్యానికి ముప్పు కలిగించే ప్రధాన కారణాలలో ఒకటి. కలుషితమైన నీరు, పరిశుభ్రత లేని ఆహారం, మట్టి ద్వారా ఇవి పిల్లల శరీరంలోకి ప్రవేశించి, ఎదుగుదలకు కావలసిన పోషకాలను తినేసి బలహీనత, పోషకాహార లోపం, రక్తహీనత వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తాయి.**



గుండ్రటి పురుగులు, కొక్కెం పురుగులు, చాబుకపు పురుగులు భారతదేశంలో ఎక్కువగా కనిపించే రకాలుగా గుర్తించబడ్డాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.5 బిలియన్ మంది నులి పురుగుల బారిన పడ్డారు. ఇందులో పెద్ద భాగం 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలే. భారతదేశంలో 2022 నాటికి సుమారు 22 కోట్ల పిల్లలు నులి పురుగుల ప్రభావానికి లోనవుతుండగా, వీరిలో 70 శాతం గ్రామీణ ప్రాంతాల వారే. ఈ సమస్యను నిర్మూలించేందుకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2015లో జాతీయ స్థాయిలో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10, ఆగస్టు 10 తేదీల్లో రెండు విడతలుగా ఈ కార్యక్రమం అమలవుతోంది. ఆల్బెండజోల్ అనే సురక్షితమైన మందును పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు ఉచితంగా అందిస్తున్నారు. 2023లో మాత్రమే సుమారు 26.3 కోట్ల పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయ బడ్డాయి, ఇది లక్ష్య జనాభాలో 94 శాతం కవరేజీగా గుర్తించ బడింది.

నులి పురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదల లోపం, బరువు తగ్గడం, మానసిక అలసట, పాఠశాల హాజరు తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఒక అధ్యయనం ప్రకారం, నులి పురుగుల బారినపడ్డ పిల్లల్లో విద్యా సంబంధ పనితీరు సగటున 20 శాతం వరకు పడిపోతుంది. కాబట్టి ఈ సమస్యను నిర్మూలించడం విద్యా అభివృద్ధి, శారీరక–మానసిక శ్రేయస్సు, దేశ ఆర్థికాభివృద్ధి కోసం కీలకం.

నులి పురుగుల నిర్మూలనతో పాటు, నులి పురుగుల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధుల నియంత్రణకూ ఇది పరోక్షంగా తోడ్పడుతుంది. 1953లో ప్రారంభమైన జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమం, తరువాతి దశల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన సమగ్ర దోమ నియంత్రణ చర్యలు ఈ దిశగా పెద్ద మార్పు తీసుకు వచ్చాయి. గత పది సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా మలేరియా కేసులు 85 శాతం తగ్గాయి. అయినప్పటికీ డెంగ్యూ, చికున్ గున్యా వంటి వైరల్ వ్యాధులు పట్టణాల్లో ఇంకా విస్తృతంగా ఉన్నాయి. కాబట్టి నీటి నిల్వలను తొలగించడం, మురుగు నీటి కాలువలు, గుంతలను శుభ్రపరచడం, నిల్వ నీటిలో లార్వా తినే చేపలను వదలడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన రసాయనాలతో పిచికారీ చేయడం, దోమ తెరలు, దోమల నివారణ క్రీములు ఉపయోగించడం వంటి చర్యలు నిరంతరంగా అమలవ్వాలి.

పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రతి కుటుంబం పరిశుభ్రతను జీవన విధానంగా అలవర్చు కోవాలి. తాగే నీరు మరిగించి తాగడం, ఆహారం తినే ముందు చేతులు సబ్బుతో కడుక్కోవడం, పండ్లు–కూర గాయలను శుభ్రంగా కడిగి తినడం, కాలుష్యం ఉన్న ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవకపోవడం వంటి అలవాట్లు నులి పురుగుల వ్యాప్తిని గణనీయంగా తగ్గిస్తాయి. అదేవిధంగా ప్రతి వారం ఒకరోజు "డ్రై డే" పాటించి నిల్వ నీటిని తొలగించడం, పాఠశాలలు–కాలనీల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం, ఆరోగ్య సిబ్బందికి సహకరించడం ప్రజల బాధ్యత.

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఒక రోజు జరిపే కార్యక్రమం మాత్రమే కాదు; ఇది నిరంతర ఆరోగ్య పోరాటం. పిల్లల ఆరోగ్యం మెరుగు పడితేనే దేశం భవిష్యత్తు బలపడుతుంది. చిన్న పరిశుభ్రత అలవాట్లు, సకాలంలో ఔషధం వాడకం, సామూహిక సహకారం కలిసివస్తే నులి పురుగులను నిర్మూలించడం సాధ్యమే. ఆరోగ్యవంతమైన పిల్లలు, శక్తివంతమైన యువత తోనే దేశం నిజమైన అభివృద్ధి మార్గంలో పయనిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

## వర్షాకాలంలో

# ఏం తిన్నా అరగట్లేదా...



మన శరీర రోగనిరోధక శక్తిలో సుమారు 70% నుంచి 80% వరకు నేరుగా జీర్ణవ్యవస్థతో ముడిపడి ఉంటుంది. మీ పేగు ఆరోగ్యంగా ఉన్నప్పుడు, శరీరం వ్యాధులతో మెరుగ్గా పోరాడగలదు. మన పేగులోని మంచి బ్యాక్టీరియా హానికరమైన సూక్ష్మజీవులతో పోరాడటానికి సాయపడుతుంది. మనం సరిగ్గా నిద్రపోనప్పుడు, ఒత్తిడికి గురైనప్పుడు, అనారోగ్య కరమైన ఆహారాలు తిన్నప్పుడు, లేదా అధికంగా యాంటీబయాటిక్స్ తీసుకున్నప్పుడు, మన పేగుల్లోని బ్యాక్టీరియాకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల మన పేగు బలహీనపడి, ఇన్ఫెక్షన్లతో పోరాడలేని స్థితికి చేరుకుంటుంది. వర్షాకాలంలో మన జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో చాలా మంది ఈ సీజన్‌లో జీర్ణ సమస్యల్ని ఎదుర్కొంటారు. ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ ఉన్నవారికి వర్షాకాలంలో సమస్యలు తీవ్రమవుతుంటాయి. వర్షాకాలం నేరుగా కారణం కానప్పటికీ, ఈ సీజన్ వల్ల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో వచ్చే మార్పులు ఈ సమస్యను ప్రేరేపిస్తాయి. జీర్ణశయాంతర పేగులకు సంబంధించిన ఒక రుగ్మత. ఇందులో మెదడు, పేగుల మధ్య అనుసంధానం సున్నితంగా మారడం వల్ల, కొద్దిపాటి మార్పులకు కూడా జీర్ణ వ్యవస్థ తీవ్రంగా స్పందిస్తుంది. వర్షాకాలంలో ఇలా ఎందుకు జరుగుతుంది, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి (సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ డ థెరప్యూటిక్ ఎండోస్కోపిస్ట్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్) పూర్తి వివరాలు అందించారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

**తక్కువగా నీరు తాగడం:** వర్షాకాలంలో దాహం వేయకపోవడం వల్ల చాలామంది తక్కువ నీరు తాగుతారు. చిన్నపాటి డీహైడ్రేషన్ ఉన్నా కూడా అది మలబద్ధకం, కడుపు ఉబ్బరం, జీర్ణక్రియ నెమ్మదించడం వంటి సమస్యలకు దారితీస్తుంది.

**ఆహారపు అలవాట్లలో మార్పులు:** ఈ వాతావరణంలో నూనెలో వేయించిన ఫ్రైడ్ స్నాక్స్, టీ, కాఫీ, బయటి ఆహారం ఎక్కువగా తింటారు. పండ్లు, పీచు పదార్థాలు (ఫైబర్) ఉన్న ఆహారం తగ్గించేస్తారు. ఇది పొత్తికడుపు నొప్పి, విరేచనాలు లేదా మలబద్ధకానికి కారణమవుతుంది.

**కలుషిత నీరు, ఆహారం:** వర్షాకాలంలో నీరు, ఆహారం కలుషితమయ్యే ముప్పు ఎక్కువగా ఉంటుంది. వైరల్ గ్యాస్ట్రోఎంటరైటిస్, ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు ఈ సమయంలో త్వరగా వ్యాపిస్తాయి. ఇన్‌ఫెక్షన్ తగ్గిన తర్వాత కూడా పేగులలో సున్నితత్వం మిగిలిపోయి లక్షణాలు ఎక్కువ రోజులు వేధిస్తాయి.

**అస్తవ్యస్తమైన జీవనశైలి:** వేళకు తినకపోవడం, సరిగ్గా నిద్రపోకపోవడం, పెరిగే మానసిక ఒత్తిడి కూడా గట్-బ్రెయిన్ కనెక్షన్‌ను దెబ్బతీసి సమస్యను తీవ్రం చేస్తాయి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

దాహం వేయకపోయినా సరిపడా నీరు తాగుతూ ఉండాలి.

తాజాగా ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

నూనె పదార్థాలు, వేపుళ్లు, బయటి ఆహారం పూర్తిగా నివారించాలి.

క్రమం తప్పకుండా వేళకు భోజనం చేయాలి.

యోగా, ధ్యానం, శారీరక వ్యాయామం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నిద్రపోవాలి.

**ఎప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలి?**

తరచూ తీవ్రమైన పొత్తికడుపు నొప్పి

విరేచనాలు/మలబద్ధకం

కడుపు ఉబ్బరం ఉన్నప్పుడు లేదా బరువు తగ్గడం

మలంలో రక్తం పడటం

తరచూ వాంతులు అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలిపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, డయాబెటిస్ లేదా బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. వీరికి కడుపు ఇన్ఫెక్షన్ల వల్ల తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వీరికి మూత్రవిసర్జన తగ్గడం, తల తిరగడం లేదా గందరగోళం వంటి సమస్యలు ఎదురైతే, వారు వైద్యుడిని సంప్రదించాలి.

ముఖ్యమైన విషయాలు

**డైట్ పై దృష్టి పెట్టండి:** వర్షాకాలంలో గ్యాస్, ఉబ్బరం కలిగించే ఆహారాలు (ఉల్లిపాయలు, వెల్లుల్లి, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ఆర్టిఫిషియల్ స్వీట్నర్లు) తగ్గించాలి.


వెచ్చని, సులభంగా అరిగే ఆహారం: చల్లటి ఆహారాలకు దూరంగా ఉండి, వేడివేడిగా ఉండే సూప్‌లు, కిచిడీ, మజ్జిగ వంటి తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వండి.

**హెర్బల్ టీలు:** రోజులో 2-3 సార్లు కాఫీ/టీ తాగే అలవాటు ఉంటే దాని స్థానంలో అల్లం టీ, వాము నీళు లేదా పుదీనా టీ వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది.

**ప్రొబయోటిక్స్ :** పేగుల్లో మంచి బ్యాక్టీరియాని పెంచడానికి ఇంట్లో తోడుపెట్టిన తాజా పెరుగు లేదా మజ్జిగ రోజూ తీసుకోవడం చాలా మంచిది.

# ఆకుకూరలు, పండ్లు సరిగ్గా కడగకపోతే కడుపులోకి 'సైక్లోస్పోరా'

**సోకితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా?**



**మీరు బయట నుంచి తెచ్చిన కూరగాయల్ని, పండ్లను బాగా శుభ్రం చేస్తున్నారా? కూరగాయలు కట్ చేసిన బోర్డుల్ని సరిగ్గా క్లీన్ చేస్తున్నారా? బాత్రూమ్ వెళ్లి వచ్చిన తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుంటున్నారా? ఈ పనులన్నీ సరిగ్గా చేయకపోతే సైక్లోస్పోరా అనే వ్యాధి ముప్పు పెరుగుతుంది. అసలు సైక్లోస్పోరా అంటే ఏంటి, ఇది ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి అన్న పూర్తి వివరాలు తెలుసుకుందాం.**

సైక్లోస్పోరా ఇప్పుడు అమెరికాను వణికిస్తోంది. యూఎస్ వ్యాప్తంగా 11 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. సైక్లోస్పోరా అనేది 'సైక్లోస్పోరా కయేటనెన్సిస్' అనే అతి సూక్ష్మమైన పరాన్నజీవి. ఇది చిన్నపేగును ఆశ్రయించి సైక్లో స్పోరియాసిస్ అనే వ్యాధిని కలిగిస్తుంది. కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం ద్వారా ఈ పరాన్నజీవి శరీరం లోపలికి చేరుతుంది. పేగుల్లో చేరాక ఇది వేగంగా పెరిగి వాపు, మంట ను కలిగిస్తుంది. దీనివల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతిం టుంది. వర్షాకాలంలో దీని ముప్పు ఎక్కువగా ఉంటుంది. సరైన చికిత్స తీసుకోకపోతే ఈ ఇన్ఫెక్షన్ కొన్ని రోజుల నుంచి వారాల పాటు వేధిస్తుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు కోలుకున్నప్పటికీ, చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఇది కాస్త తీవ్రంగా మారవచ్చు. సైక్లోస్పోరా రావడానికి కారణాలు, ఈ ఇన్ఫెక్షన్ ఒకరి నుంచి మరొకరికి నేరుగా సోకుతుందా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న పూర్తి వివరాలు గురించి డాక్టర్ అనుపమ ఎన్. కె. (సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆస్టర్ సిఎంఐ హాస్పిటల్, బెంగళూరు) అందించారు. రోగి మలం ద్వారా ఈ పరాన్నజీవి బయటకు వచ్చాక, వాతావరణంలో (గాలి, నీరు, నేలలో) కొన్ని రోజుల నుంచి వారాల సమయం గడిపిన తర్వాత మాత్రమే ఇతరులకు సోకే శక్తిని సాధిస్తుంది. కాబట్టి రోగిని తాకడం వల్ల తక్షణమే ఇది వ్యాపించదు. అయితే పారిశుధ్యం సరిగ్గా లేకపోతే నీరు, ఆహారం కలుషితమై పరోక్షంగా సోకే ప్రమాదం ఉంది.

**సైక్లోస్పోరా ఇన్ఫెక్షన్ ముఖ్య లక్షణాలు ఏంటి?**

ప్రధాన లక్షణం: పదే పదే నీళ్ల విరేచనాలు కావడం. ఇది కొన్ని వారాల పాటు రావడం, తగ్గడం జరుగుతుంది.

**ఇతర లక్షణాలు:** పొత్తికడుపు పట్టుకుపోవడం /నొప్పి, కడుపు ఉబ్బరం, వికారం, వాంతులు, ఆకలి మందగించడం, నీరసం, తేలికపాటి జ్వరం, గ్యాస్ పెరగడం, బరువు తగ్గడం.

సమయం: పరాన్నజీవి శరీరంలోకి ప్రవేశించిన దాదాపు ఒక వారం తర్వాత లక్షణాలు బయటపడతాయి.

**వైద్యుడిని వెంటనే ఎప్పుడు సంప్రదించాలి?**

కింది పరిస్థితులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను కలవాలి. విరేచనాలు 2 నుంచి 3 రోజుల కంటే ఎక్కువ కాలం ఉంటే.

**డీహైడ్రేషన్ లక్షణాలు:** తీవ్రమైన దాహం, మైకం రావడం, నోరు ఎండిపోవడం, మూత్రం తగ్గిపోవడం. నిరంతర వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పి, మలంలో రక్తం పడటం, ఎక్కువ జ్వరం లేదా వేగంగా బరువు తగ్గడం. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రారంభంలోనే వైద్య సాయం పొందడం మంచిది.

ఇంట్లో పాటించాల్సిన నివారణ చర్యలు

**ఆహార పరిశుభ్రత:** పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను తినే ముందు లేదా వండే ముందు పారే పరిశుభ్రమైన నీటిలో బాగా కడగాలి. సురక్షిత నీరు: కాచి చల్లార్చిన నీటిని లేదా శుద్ధి చేసిన నీటినే తాగాలి.

**చేతుల శుభ్రత:** ఆహారం తినేముందు, వండేముందు, బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

**కిచెన్ పరిశుభ్రత:** కటింగ్ బోర్డులు, పాత్రలు, వంటగది ఉపరితలాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.


**సైక్లోస్పోరా గురించి ముఖ్యమైన విషయాలు**

**యాంటీబయాటిక్ చికిత్స:** సాధారణ విరేచనాల మందులు ఈ పరాన్నజీవిపై పనిచేయవు. వైద్యులు మల పరీక్ష చేసి 'సైక్లోస్పోరా' అని నిర్ధారించాక, నిర్దిష్టమైన యాంటీబయాటిక్స్ సూచిస్తారు.

**క్లోరిన్ నిరోధకత:** సాధారణ నీటి శుద్ధి ప్రక్రియల్లో ఉపయోగించే క్లోరిన్‌ను కూడా ఈ పరాన్నజీవి తట్టుకోగలదు. అందుకే నీటిని బాగా కాచడంలేదా మైక్రాన్ ఫిల్టర్లను ఉపయోగించడం సురక్షితం.

**వర్షాకాలంలో జాగ్రత్త:** పచ్చి సలాడ్లు, బయట విక్రయించే పండ్ల రసాలు వర్షాకాలంలో తీసుకోవడం తగ్గించాలి.

# చిన్న వయసులోనే జుట్టు తెల్లబడటానికి కారణాలు



తెల్ల జుట్టు రాకుండా కాపాడే చిట్కాలు, జాగ్రత్త లేంటో తెలుసుకోండి ఈ రోజుల్లో చాలా మంది జుట్టు నెరిసే సమస్యతో బాధపడుతున్నారు. సాధారణంగా తెల్ల జుట్టు వృద్ధాప్యానికి సంకేతం. కానీ, చాలా మంది చిన్న వయసు లోనే తెల్ల జుట్టు సమస్యతో సఫర్ అవుతున్నారు. నిండా ముప్పై ఏళ్లునిండకముందే తల మొత్తం తెల్ల జుట్టుతో నిండిపోతుంది. తెల్ల జుట్టు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. జన్యులో పాలు, ఒత్తిడి, విటమిన్ బి12 లోపం, పోషకాహార లోపం వంటి ప్రధాన కారణాలు ఉన్నాయి. చిన్న వయసులోనే తెల్ల జుట్టు రావడంతో చాలా మంది యువత ఆందోళన చెందుతు న్నారు. ఈ సమస్యకు పాటించాల్సిన చిట్కాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డెర్మటాలజిస్ట్ డాక్టర్ సూర్య ఎస్ తెలిపారు. జుట్టు చిన్న వయసులోనే తెల్లబడటం అనేది ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. నిండా ముప్పై ఏళ్లు నిండకముందే తెల్ల జుట్టుతో బాధపడుతున్నారు. ఇందుకు వంశపారంపార్యం, పోషకాహార లోపం, ఒత్తిడి, జీవనశైలి అలవాట్లు వంటి కారణాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని డాక్టర్ సూర్య ఎస్, కన్సల్టెంట్ - డెర్మటాలజీ (స్పార్ష్ హాస్పిటల్, హెన్నూర్ రోడ్, బెంగళూరు) తెలిపారు. ఇక, తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్ నుంచి నేచురల్ రెమిడీస్ వరకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా సరైన ఫలితం ఉండదు. చిన్న వయసులోనే జుట్టు తెల్లపడటానికి కారణాలు, తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు గురించి డాక్టర్ సూర్య ఎస్ తెలిపారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసు కుందాం.

ఈ రోజుల్లో జుట్టు నెరవడం చాలా సాధారణం అయిపోతోంది. 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల యువత తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్య వృద్ధాప్యం వల్ల మాత్రమే కాదు. ఒత్తిడి, జీవనశైలి అలవాట్లు సరిగా లేకపోవడం, జన్యు లోపం, పోషకాహార లోపం వల్ల కూడా వస్తుంది.? చిన్న వయసులోనే తెల్ల జుట్టు బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**చిన్న వయసులోనే జుట్టు ఎందుకు తెల్లబడుతుంది?**

మన జుట్టుకు మెలనిన్ అనే పిగ్మెంట్ రంగు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మెలనిన్ ఉత్పత్తి తగ్గినప్పుడు జుట్టు తెల్లగా మారుతుంది.

**దీనికి ప్రధాన కారణాలు:**

**వంశపారంపర్యం :** మీ ఇంట్లో తల్లిదండ్రులకు లేదా ఇంట్లో ఎవరికైనా చిన్న వయసులోనే జుట్టు తెల్లబడితే, మీకు కూడా అలా జరిగే అవకాశం ఉంది.

**పోషకాహార లోపం:** శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందకపోవడం వల్ల కూడా చిన్న వయసులోనే తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంటుంది. **ఒత్తిడి:** ఈ రోజుల్లో చాలా మంది వర్క్‌లైఫ్‌స్టైల్, చదువుల కారణంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. విపరీతమైన పని ఒత్తిడి లేదా మానసిక ఆందోళన వల్ల శరీరంలోని కణాలు దెబ్బతిని జుట్టు రంగు మారుతుంది.

ఇతర అనారోగ్య సమస్యలు: థైరాయిడ్ సమస్యలు లేదా రోగనిరోధక శక్తికి సంబంధించిన సమస్యలు కూడా జుట్టు తెల్లపడటానికి కారణాలు.

## యూపీఐ ఛార్జీల

# బాదుడుకు కేంద్రం ఓకే!..



**యూపీఐ పేమెంట్లు చేసేందుకు ఇప్పుడు ఎక్కువ మంది ఫోన్ పే, రేజర్ పే వంటి యాప్స్ ఉపయోగిస్తున్నారు. నిత్యం కోట్లలోనే ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. అయితే, రూ. 2000 మించి చేసే యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధిస్తాన్న వార్తలు వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ క్రమంలో ఫోన్ పే, రేజర్ పే అధినేతల నుంచి కీలక ప్రకటన వచ్చింది. మరి వారు ఏం చెప్పారో ఇప్పుడు తెలుసుకుందాం.**

మీరు ఫోన్ పే, రేజర్ పే యూపీఐ యాప్స్ ఉపయోగిస్తున్నారా? రూ. 2000 మించి చేసే యూపీఐ ట్రాన్సాక్షన్లకు ఇక నుంచి ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన చెందుతు న్నారా? అయితే ఇది మీకోసమే. యూపీఐ వాడే ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే కీలక ప్రకటన వెలువడింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు సాధారణ వినియోగదారులకు ఎప్పటికీ ఉచితంగానే ఉంటాయని డిజిటల్ చెల్లింపుల దిగ్గజాలు ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవూవ), రేజర్ పే అధినేతలు స్పష్టం చేశారు. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

ఇటీవల పార్లమెంట్‌లో టాక్సేషన్ అండ్ అదరా లాస్ సవరణ బిల్లు 2026కు లోక్‌సభ ఆమోదించడం ద్వారా డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు విధించేందుకు మార్గం సుమగమైమట్లయింది. దీనిపై దేశవ్యాప్తంగా యూపీఐ ట్రాన్సాక్షన్లకు ఛార్జీలు వసూలు చేస్తారా? అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే ఫోన్ పే, రేజర్ పే అధినేతలు సోషల్ మీడియా వేదికలుగా స్పందించారు.

'యూపీఐ ద్వారా చెల్లింపులు జరిపే ఏ ఒక్క సామాన్య వినియోగదారుడి నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరు. వినియోగదారులకు యూపీఐ ఉచితంగానే ఉంటుంది'- అని ఫోన్ పే సీఈఓ సమీర్ నిగమ్ స్పష్టం చేశారు.

'సాధారణ ప్రజలు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలను కాపాడడం చాలా అవసరం. అయితే, యూపీఐ డిజిటల్ నెట్‌వర్క్ వ్యవస్థ భద్రత, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ, వినూత్న మార్పుల కోసం సుస్థిరమైన ఆదాయ నమూన అవసరం. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులకు యూపీఐ ఉచితంగానే ఉంటుంది. ' - అని రేజర్ పే సీఈఓ హర్షిత్ మాథుర్ పేర్కొన్నారు.

**మరి చట్ట సవరణ దేనికోసం?**

లోక్‌సభలో సవరణ బిల్లు ఆమోదంతోనే ఈ గందరగోళం నెలకొంది ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. భవిష్యత్తులో విధించే మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ఛార్జీలు కేవలం పెద్ద వ్యాపార సంస్థలు మాత్రమే భరిస్తాయని తెలిపింది. సాధారణ కస్టమర్లు చేసే పీ2పీ, లావాదేవీలు, చిన్న కిరాణా షాపుల వ్యాపారులకు ఎటువంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఎన్‌పీసీఐ సారథ్యంలోని కమిటీ దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. యూపీఐ సామాన్యుడికి ఉచితంగానే ఉందుబాటులో ఉంటుందని వెల్లడించారు.

దిక్రైమ్ న్యూస్ Crime News తెలుగు దినపత్రిక

# ఉద్యోగం మారారా.. మీ ఖాతాలు మెర్జ్ చేయకపోతే

**ప్రస్తుత రోజుల్లో కెరీర్ గ్రోత్ కోసం ఉద్యోగాలు మారుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సైతం మారుతుంది. ఒకే యూఏఎన్ నంబర్ ఉన్నప్పటికీ పీఎఫ్ ఖాతా సంఖ్య వేరుగా ఉంటుంది. దీంతో ఉద్యోగం మరినప్పుడు దానిని మెర్జ్ చేయాల్సి ఉంటుంది. లేదంటే చాలా వరకు ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. మరి ఆ ప్రాసెస్ ఎలాగో తెలుసుకుందాం.**




కెరీర్ గ్రోత్ కోసం ఉద్యోగాలు మారుతున్నారా? ఇలా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు మీ యూఏఎన్ (ఖూాచీ) నంబర్ ఒక్కటే ఉన్నప్పటికీ, కొత్త కంపెనీలో చేరిన ప్రతిసారీ కొత్త పీఎఫ్ ఖాతా నంబర్ జనరేట్ అవుతుంది. చాలా మంది ఉద్యోగులు పాత పీఎఫ్ అకౌంట్లలో ఉన్న సొమ్మును అలాగే వదిలేయడం లేదా విత్ డ్రా చేసుకోవడంచేస్తుంటారు. కానీ, పాత అకౌంట్లను ప్రస్తుత ఖాతాలోకి విలీనం చేయడం వల్ల పొందే కీలక ప్రయోజనాల వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

**పీఎఫ్ ఖాతాల విలీనంతో వచ్చే లాభనష్టాలివే..**

ఉద్యోగం మారినప్పుడు పాత పీఎఫ్ ఖాతాలోని సొమ్మును కొత్త ఖాతాకు మార్చాలి. ఇలా చేయడం వల్ల మీ రిటైర్మెంట్ సేవింగ్స్ ఖాతా ఒకేచోట సురక్షితంగా ఉంటుంది. విత్‌డ్రా చేసుకునేటప్పుడు ఇబ్బందులు ఉండవు. పీఎఫ్ రూల్స్ ప్రకారం ఉద్యోగం మారినా సర్వీస్ కంటిన్యూటీ ఉండేలా చూసుకోవాలి. పాత బ్యాలెన్స్‌ను కొత్త ఖాతాకు బదిలీ చేయడంద్వారా మీ సర్వీస్ హిస్టరీ కంటిన్యూ అవుతుంది. 5 ఏళ్ల సర్వీస్ పూర్తి కాకముందే పీఎఫ్ డ్రా చేస్తే టీడీఎస్ పన్ను పడుతుంది. విలీనం చేయడం వల్ల ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు.

రిటైర్మెంట్ సమయంలో లేదా అత్యవసర సమయంలో పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేయాలంటే నిధులు ఒకచోట ఉంటే తీసుకోవడం ఈజీ. వివిధ ఖాతాల నుంచి విత్‌డ్రా చేయాల్సిన అవసరం తప్పుతుంది. అలాగే పీఎఫ్ సొమ్ముపై లభించే వార్షిక వడ్డీ అసలులో కలిసి చక్రవడ్డీ రూపంలో పెరుగుతుంది. నిధులన్నీ ఒకే ఖాతాలో ఉంటే రిటైర్మెంట్ నాటికి భారీ నిధి సమకూరుతుంది.

ఈపీఎఫ్ రూలం ప్రకారం కనీసం 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుంటేనే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా పెన్షన్ పొందే అర్హత లభిస్తుంది. సర్వీస్ హిస్టరీ క్రమం తప్పకుండా విలీనమైతేనే ఈ 10 ఏళ్ల వ్యవధి పూర్తవుతుంది.

**ఖాతాలను ఎలా మెర్జ్ చేయాలి?**

ఈపీఎఫ్ఓ మెంబర్ సేవా పోర్టల్ ఓపెన్ చేసి యూఏఎన్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి.

మెనూలోని ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి వన్ మెంబర్- వన్ ఈపీఎఫ్ అకౌంట్ ఆప్షన్ ఎంచుకోవాలి అక్కడ మీ వ్యక్తిగత వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. వాటిని ధ్రువీకరించాలి.

పాత అకౌంట్లన్నీ ఒకే చోట చేర్చేందుకు యూఏఎన్ ఐడీ ఎంటర్ చేయాలి.

మీ మొబైల్ నంబర్‌కు వచ్చే వన్ టైమ్ పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే వెరిఫికేషన్‌కు వెళ్తుంది.

మీ నుంచి వెళ్లిన రిక్వెస్ట్ ప్రస్తుత ఎంప్లాయర్ ఆమోదించాల్సి ఉంటుంది.

ఆమోదం పొందిన తర్వాత ఈపీఎఫ్ఓ మీ రిక్వెస్ట్‌ను ప్రాసెస్ చేస్తుంది.

ఒకసారి ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యాక పాత అకౌంట్లలోని నగదు ఒకే ఖాతాలో కనిపిస్తుంది.

# ఇన్వెస్టర్లకు పండగే.. ఏకంగా 9 ఐపీఓలు వస్తున్నాయ్..

**రూ.7681 కోట్లు సమీకరణ..!**




భారతీ ప్రాథమిక మార్కెట్ ఈ వారం ఫుల్ బిజీ కానుంది. ఎందుకంటే ఈ వారం ఏకంగా 9 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. రూ. 7,681 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మెయిన్‌బోర్డుతో పాటు ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ప్రధాన కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూలు ఆగస్టు 10 నుంచి 12 తేదీల మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం వస్తున్నాయి. మరి ఏ కంపెనీ ఎప్పుడు వస్తుంది? అనే వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు పండగే. భారతీయ ప్రాథమిక మార్కెట్ ఈవారం పబ్లిక్ ఇష్యూలతో కళకళలాడనుంది. ప్రముఖ ఇ-కామర్స్ ఎనేబుల్మెంట్ ప్లాట్ ఫామ్ షిప్‌రాకెట్, ప్రముఖ డెయిరీ బ్రాండ్ మిల్కీ మిస్ట్ వంటి దిగ్గ కంపెనీలతో సహా మొత్తం 9 కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. ఈ కంపనీలు అన్నీ కలిసి రూ. 7,681 కోట్లు సమీకరించేందుకు మార్కెట్లోకి అడుగు పెడుతు న్నాయి. లిస్టింగ్ గెయిన్స్ కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికిఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. మరి ఏ కంపెనీ ఎప్పుడు వస్తుంది? అనే వివరాలు తెలుసుకుందాం.

ఈ జాబితాలో మోల్బియో డయోగ్ని స్టిక్స్ ధూత్ ట్రాన్స్‌మిషన్, మిల్కీ మిస్ట్ డైరీ ఫుడ్, ఫాస్కినేట్ టెక్స్‌టైల్స్, షిప్‌రాకెట్, బెహారీ లాల్ ఇంజనీరింగ్, ప్రమోదిని మెడికేర్, క్యూ అండ్ టీ ఫుడ్స్, షామ్ ఫామ్ వంటివి ఉన్నాయి. ఈ కంపెనీల పబ్లిక్ ఇష్యూలు ఆగస్టు 10 నుంచి 12వ తేదీల మధ్య సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తున్నాయి. ఆగస్టు 14 వరకు సబ్‌స్క్రిప్షన్ కొనసాగనుంది. అలాగే వీటితో పాటు ఈ వారం ఏకంగా 8 కంపెనీలు మార్కెట్ల లిస్టింగ్ కానున్నాయి.

**అతిపెద్ద ఐపీఓ ఇదే**

ఈ వారం వస్తున్న పబ్లిక్ ఇష్యూల్లో ధూత్ ట్రాన్స్‌మిషన్ అతిపెద్ద ఐపీఓగా నిలిచింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 10వ తేదీన మొదలై 12వ తేదీతో ముగుస్తుంది. ఈ మెయిన్‌బోర్డ్ ఐపీఓ షేరు ధరలు రూ. 829- 871గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ. 3066.89 కోట్లు సమీకరించనుంది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ. 1400 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 1,666.89 కోట్లు సమీకరించనుంది. ప్రస్తుతం ఈ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం 29 శాతంగా ఉంది. ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్.. రూ. 11000 కోట్ల జెప్టో ఐపీఓ.. మరో 5 కంపెనీలకూ సెబీ ఆమోదం మిల్కి మిస్ట్ డైరీ ఫుడ్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 11వ తేదీన మొదలై 13వ తేదీతో ముగుస్తుంది. రూ. 1553 కోట్లు సమీకరించే లక్ష్యంతో మెయిన్‌బోర్డు విభాగంలో వస్తోంది. షేర్ల ప్రైస్ బ్యాండ్ రూ. 133-140 గా నిర్ణయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 1428 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 125 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపీఓ జీఎంపీ 19 శాతంగా ఉంది.

**షిప్‌రాకెట్ ఐపీఓ**

షిప్ రాకెట్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 12వ తేదీన మొదలై 14వ తేదీతో ముగుస్తుంది. ప్రైస్ బ్యాండ్ రూ. 92-97గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ. 1617.48 కోట్లు సమీకరించనుంది. ఇందులో ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 885.50 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ. 731.98 కోట్లుగా సమీకరించనున్నారు. ఈ ఐపీఓ జీఎంపీ 16 శాతంగా ఉంది.

మొల్బియో డయాగ్నోస్టిక్స్ ఐపీఓ

ఐపీఓ మెయిన్‌బోర్డు విభాగం నుంచి వస్తోంది. ఆగస్టు 10వ తేదీన సబ్‌స్క్రిప్షన్ మొదలై 12వ తేదీ వరకు ఉంటుంది. రూ. 939.70 కోట్లు సమీకరించనుంది. షేరు ధరలు రూ. 768-807 గా నిర్ణయించారు.

బెహారీ లాల్ ఇంజనీరింగ్ ఐపీఓ

బెహారీ లాల్ ఇంజనీరింగ్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ఆగస్టు 12న ప్రారంభమవుతోంది. మొత్తం రూ. 301.62కోట్లు సమీకరించనుంది.

# వైభవంగా పోచమ్మ తల్లి బోనాల జాతర...

## ● నెత్తిన బోనమెత్తిన డిప్యూటీ మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు9(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి సజీవ సాక్ష్యంగా నిలిచే ఆషాడమాస బోనాల పండుగ కరీంనగర్‌లో అత్యంత కోలాహలంగా జరిగింది. ఆషాడమాసాన్ని పురస్కరించుకుని నగరంలోని భగత్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, రాంచంద్రపూర్ కాలనీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలకు మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర వేడుకల్లో యాదగిరి సునీల్ రావు స్వయంగా నెత్తిన బోనమెత్తుకున్నారు. అనంతరం భారీ ఎత్తున మహిళలు పసుపు, కుంకుమలు, వేప మండలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో తరలిరాగ వారితో కలిసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ నేలకే తలమానికంగా నిలిచే ఈ బోనాల పండుగ మనందరి ఐకమత్యానికి, ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచే ఈ బోనాల పండుగను కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి చల్లని చూపు కరీంనగర్ ప్రజలతో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని నేను మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ ఆషాడ మాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సొగాని కొమురయ్య, నలువాల రవీందర్, చొప్పరి జయశ్రీ -వేణు, పొన్నం లక్ష్మీ-మొండయ్య గౌడ్, భగత్ నగర్, రాశీచంద్రపుర్ కాలనీ మున్నూరు కాపు సంఘం సభ్యులు, కుల పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





## యాగాలతో వర్షాలు కురవవు.. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించేందుకే వరుణ యాగం: సీపీఎం..

**నల్గొండ ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యాగాల పేరుతో ప్రజాధనం వృథా చేయొద్దు – సీపీఎం యాగాలతో వర్షాలు కురిపించవచ్చనే అశాస్త్రీయ ఆలోచనా విధానంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించేందుకే వరుణ యాగాలు నిర్వహిస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ ఆరోపించారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. యాగాలతో ప్రజల కష్టాలు తీరితే సాంకేతికత, శాస్త్ర విజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉండేది కాదన్నారు. వర్షాభావ పరిస్థితులకు శాస్త్రీయ కారణాలను గుర్తించి, నీటి వనరుల పరిరక్షణ, సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకుని ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు. ప్రభుత్వం అధికారికంగా శాస్త్రీయత లేని కార్యక్రమాలకు ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సరికాదని అన్నారు. ఒకవైపు నిపుణులు పర్యావరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెబుతుంటే.. మరోవైపు యాగాల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కృష్ణా బేసిన్‌లో నికర జలాలను సాధించడం, కష్టకాలంలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేపట్టే చర్యలే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. యాగాలతో వర్షాలు కురిస్తే.. ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినప్పుడు యాగాలు చేసి నిధులు కూడా సమకూర్చుకోవచ్చు కదా అంటూ వారు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. యాగాలు, క్షుద్ర మంత్రాల పేరుతో ప్రజలను మూఢనమ్మకాల వైపు మళ్లించకుండా ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిల్వలు, నీటి వనరుల నిర్వహణపై ముందుచూపు అవసరమని, పర్యావరణానికి నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.




## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో వార్డు సభ్యులు సర్పంచులు చేరికలు



**కామారెడ్డి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా చుక్కాపూర్ గ్రామంలో లో కాంగ్రెస్‌కు మరింత బలం సర్పంచ్‌తో పాటు 10 మంది వార్డు సభ్యుల చేరిక మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు,తో పాటు 10 మంది వార్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వార్డు సభ్యులు స్వామి, భవిత, దశరథం, సులోచన, పోషయ్య, భవాని, మహేష్, లక్ష్మి, లక్ష్మి గణేష్, బాబు తదితరులకు శ్రీ షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికతో చుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, ఆనంద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఎన్నో మారిన మారని ఆదివాసి జీవితాలు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం



**ఖమ్మం ప్రతినిధి,(ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 09:** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి పోరాట దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల అమరజీవి కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి, భీం తో పాటు ఆదివాసీ అమరవీరులందరికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ లు మాట్లాడుతూ ఆదిమ జాతి అయిన ఆదివాసీలు నేటికీ తమ మనుగడ కొరకు దేశంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటం మొదలుకొని నేటి వరకు తమ స్వయంపాలనకై అనేక ఉద్యమాలను, పోరాటాలను వారు నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ప్రకృతిని ప్రేమించే వారు అడవినే నమ్ముకుని అడవిలోనే జీవించే వారు. అడవిలోని సహజ సంపదకై బడ పెట్టుబడిదారులు, బహుళ జాతి కంపెనీలు ఆదివాసీలను అడవుల నుండి ఖాళీ చేపిచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని, ఆదివాసీల మనుగడకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపించాలని, వారి రక్షణ కొరకు ఏర్పడిన చట్టాలను కాపాడాలని, నేటికీ అనేక ఆదివాసి గ్రామాలు విద్య, వైద్యం, ప్రయాణాలకు దూరంగా ఉన్నాయని, ఆదివాసి, గిరిజన పేద ప్రజలకు వీటిని అందుబాటులోకి తేవాలని, వారి అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన ఐటీడీఏ వారి ఆకలి, కేకలను తీర్చకపోగా నాణ్యమైన విద్యను కూడా అందించలేకపోతున్నాయని, ఇది పాలకుల, ప్రభుత్వాల వైఫల్యం అని తక్షణమే ఆదివాసీల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని తమ మనుగడ కోసం వారు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, శ్రీను, రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పేరెంట్స్ కమిటీ నూతన చైర్మన్ వేల్పుల కుమారస్వామి



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు) మంథని పేరెంట్స్ కమిటీ నూతన చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా డిసిఓ, ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. చైర్మన్ పదవికి వేల్పుల కుమారస్వామి, శేఖర్ పోటీ పడ్డారు. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 62 మంది తల్లిదండ్రులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ప్రకటించారు. కుమారస్వామికి 35 ఓట్లు రాగా, పి.శేఖర్‌కు 25 ఓట్లు వచ్చాయి. 2 ఓట్లు చెల్లలేదు. అనంతరం ఇతర కమిటీ పదవులకు ఏకగ్రీవ ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ వేల్పుల మొగిలి, ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కోశాధికారి జంజర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నల్లి సతీష్, కమిటీ సభ్యులుగా కన్నూరు సదయ్య, వెంకటస్వామి, స్వామి, దండ్రు భూమేష్, గద్దల మహేష్, కాసిపేట సారయ్య, బి.శ్రీనివాస్, ఎన్.సమ్మయ్య, ఎం.శ్రీనివాస్, ఎస్.సారయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఓటు వేసిన ప్రతి తల్లిదండ్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల/ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలోనూ హాస్టల్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించామని గుర్తు చేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన చదువు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతతో పాటు హాస్టల్ అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల సహకారంతో అందరు తల్లిదండ్రులను కలుపుకొని పనిచేస్తానని అన్నారు.

## డైట్ కరీంనగర్ డైట్ లెక్చరర్ ఇన్ సైన్స్‌గా వి. మహేష్ చంద్ర ఎంపిక




**ఇల్లంతకుంట, ఆగస్టు9(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాల లెక్చరర్ వి.మహేష్ చంద్ర కరీంనగర్ ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ లెక్చరర్ ఇన్ సైన్స్ గా ఎంపికయ్యారు. దఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, బోధనా ప్రదర్శన, వ్యక్తిగత ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచి ప్రథమ ర్యాంక్ సాధించారు. లెక్చరర్ ఇన్ సైన్సెస్‌గా తనకు మరింత బాధ్యతతో కూడిన అవకాశమని తన విజయంలో తన సహోద్యోగిని ఎం.ప్రేమలత పాత్ర కీలకమని వృత్తిపరమైన ప్రయాణంలో ఆమె అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం, మార్గదర్శకత్వం ఎంతో విలువైనవని మహేష్ చంద్ర పేర్కొన్నారు. పాఠశాలలో వినూత్న బోధనా కార్యక్రమాలు, సైన్స్ ఇన్నోవేషన్ కార్యక్రమాలు, విద్యార్థుల అభివృద్ధి, వివిధ విద్యా కార్యక్రమాలను నిర్వహించడంలో ఆమె అందించిన సహకారం తనకు ఎంతో ప్రోత్సాహాన్నిచ్చిందని తెలిపారు. మరింత అంకితభావంతో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మహేష్ చంద్ర తెలిపారు.

## ఘనంగా మడేలేశ్వర బోనాల పండుగ...

### ముఖ్య అతిథిగా హాజరైన రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్





**కరీంనగర్ టౌన్, ఆగస్టు 9(ది క్రైమ్ న్యూస్):** నగరంలోని సప్తగిరి కాలనీ శ్రీరామ రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర బోనాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సప్తగిరి కాలనీ రజక సంఘం అధ్యక్షులు మిడిద్దొడి శంకర్, జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, బోనం ఎత్తారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్ మాట్లాడుతూ రజకులందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. సమాజంలో రజకుల ఐక్యత ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గంగిపల్లి విష్ణు, సప్తగిరి కాలనీ శ్రీరామ రజక సంఘం గౌరవ అధ్యక్షులు సాపర్తి శ్రీనివాస్, క్యాషియర్ గడ్డం పరశురాం, ఉప్పరపల్లి హనుమంతు, బోనాల సారంగపాణి, గంగిపల్లి బాలయ్య, కోలిపాక రాజు, గంగిపెల్లి రాజకుమార్, సప్తగిరి కాలనీ రజక బంధుమిత్రులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# మద్యం దుకాణం పై దాడి...


### దుకాణం గ్రిల్, ఫ్యాన్లు, మద్యం బాటిళ్లు ధ్వంసం.. హత్య చేస్తామని బెదిరింపులు - పోలీసులకు ఫిర్యాదు చేసిన వైన్‌షాప్ నిర్వాహకుడు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మద్యం ఉచితంగా ఇవ్వలేదన్న కారణంతో ముగ్గురు వ్యక్తులు మద్యం దుకాణంలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడటంతో పాటు దుకాణం ఆస్తులను ధ్వంసం చేసి, హత్య చేస్తామని బెదిరించిన ఘటన పెద్దపల్లి జిల్లా హన్మంతుని పేటలో చోటుచేసుకుంది. వైన్‌షాప్ నిర్వాహకుడు విద్యాసాగర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. ఈ నెల 8న శనివారం రాత్రి సుమారు 7.30 నుంచి 8 గంటల మధ్య సురభి కిరణ్‌రావు, శ్రీనివాస్‌రావు, పోలసాని సుధాకర్‌రావు అనే ముగ్గురు వ్యక్తులు హన్మంతుని పేటలోని గెజిట్ నంబర్ 12, లక్ష్మీ గణపతి వైన్స్‌లోకి బలవంతంగా ప్రవేశించినట్లు పేర్కొన్నారు. మద్యం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేయగా, తాము అందుకు నిరాకరించడంతో తనను, సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ హత్య చేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం షాప్ గ్రిల్‌ను ధ్వంసం చేసి కౌంటర్ లోపలికి చొరబడి మద్యం బాటిళ్లను పగులగొట్టడంతో పాటు సీలింగ్ ఫ్యాన్ రెక్కలను విరగ్గొట్టినట్లు ఆరోపించారు. ఈ ఘటనలో షాప్‌కు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని విద్యాసాగర్ తెలిపారు. నిందితుల బెదిరింపులతో తాను, తన సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురైనట్లు పేర్కొన్నారు. గతంలో కూడా కిరణ్‌రావు ఇదే విధంగా పలుమార్లు ఇబ్బందులకు గురిచేసినప్పటికీ, అప్పట్లో విషయాన్ని పెద్దది చేయకుండా వదిలేశామని, అయితే ఈసారి ఆస్తి నష్టంతో పాటు ప్రాణహాని కలిగించే విధంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, ఫొటోలు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైన సమయంలో వాటిని పోలీసులకు అందజేస్తామని విద్యాసాగర్ తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తనకు, సిబ్బందికి, షాప్‌కు తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# మాదిగ స్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకునేదెప్పుడు?

- స్మశాన వాటికల అభివృద్ధి నిధులు దుర్వినియోగం
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ( ఏ ఐ ఎఫ్ బి) పెద్దపల్లి పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాదిగల స్మశాన వాటికల అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పెద్దపల్లి పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆరోపించారు. స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించినప్పటికీ, వాటిని సక్రమంగా వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమం వే-2లో ఎమ్మెల్యేతో మాదిగల హిందూ స్మశాన వాటిక సమస్యపై చర్చించినట్లు శ్రావణ్ కుమార్ తెలిపారు. స్మశాన వాటికలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల స్మశాన వాటికల అభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేటాయించిన నిధుల వినియోగంపై సమగ్రంగా పరిశీలించి, అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని, వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని కుక్క శ్రావణ్ కుమార్ పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసీల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలి

**● అటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి ● పౌర హక్కుల సంఘం నాయకుల నిరసన**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌరహక్కుల కమిటీ (సి ఎల్ సి ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీప అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, భూమి, అడవి, జీవనాధారాల పరిరక్షణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని, రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ, నేటికీ వారి భూములు, అడవులు, సహజ వనరులపై దోపిడీ కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు. మైనింగ్, పరిశ్రమలు, ప్రాజెక్టులు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఆదివాసీలను వారి నివాస ప్రాంతాల నుంచి తరలించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల ఉనికినే దెబ్బతీసే విధానాలను అభివృద్ధిగా పరిగణించలేమని, ఆదివాసీల భూములకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అక్రమంగా బదలాయించిన గిరిజన భూములను తిరిగి ఆదివాసీలకే అప్పగించాలని కోరారు. రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం--2006 ప్రకారం సాగు భూములు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలను ఆక్రమణదారులుగా చిత్రీకరించడం సరికాదని, అడవిని కాపాడుతూ జీవిస్తున్న వారికే అటవీపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పీసా చట్టం ప్రకారం గ్రామసభలకు ఉన్న అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, ఆదివాసీ ప్రాంతాల్లో భూమి, నీరు, అడవి, ఖనిజ వనరులపై నిర్ణయాలు తీసుకునే ముందు స్థానిక గ్రామసభల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈప్టు రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, రహదారులు, గృహ వసతులు వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటికీ తగిన స్థాయిలో లేవని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి




గాండ్ల మల్లేశం మాట్లాడుతూ ఆదివాసీలను వారి భూమి, అడవి, సంస్కృతి, జీవనాధారాల నుంచి వేరు చేయకుండా అభివృద్ధి విధానాలను రూపొందించాలని, నిర్వాసితులకు న్యాయమైన పునరావాసం, పరిహారం కల్పించిన తరువాతే ఏ ప్రాజెక్టునైనా ముందుకు తీసుకెళ్లాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, పౌర సమాజం నిరంతరం పోరాడాల్సిన సందర్భంగా గుర్తించాలని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ఆదివాసీల భూమి--అడవి--జల వనరులపై వారి హక్కులను కాపాడటానికి, రాజ్యాంగం కల్పించిన రక్షణలను అమలు చేయడానికి ప్రజలందరూ సంఘటితంగా నిలవాలని, ఆదివాసీ గ్రామ సభ తీర్మాణాలను అమలు చేయాలనీ, పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, బొడ్డుపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, శంకర్, పులిపాక రవీందర్, రాజు, అంజన్న, దస్తగిరి, ఎరుకల రాజన్న, రామిల్ల బాబు గూళ్ల రాజు, సిహెచ్ చందు, విష్ణు, ముత్యాల గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భానూరు బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- ఆత్మీయ స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు:** ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్ చేరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతల ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకలతో భానూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయాల్లో భాగమని పేర్కొన్నారు. బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రవీందర్ రెడ్డి, నరేందర్, సాగర్, శివయ్య, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ సత్తయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**బెజ్జెంకి, ఆగస్టు9(ది క్రైం న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జెంకి మండలం బేగంపేటకి చెందిన సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ బొల్లం సత్తయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశ భద్రత కోసం ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించిన బొల్లం సత్తయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణం ఆ కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొంటూ సత్తయ్య ఆత్మకు శాంతి చేకూరి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. పార్టీ మండలాధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, బొల్లం శ్రీధర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మారెడ్డి, ఎలా శేఖర్ బాబు, పవన్, పోచయ్య, శంకర్, శ్రీనివాస్ తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు నిర్వహించే జైలు బారోకు కెవిపిఎస్ మద్దతు..

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్**



**జమ్మికుంట ఆగస్టు 9 (ది క్రైమ్ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు జరిగే జైలు బారో కార్యక్రమానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మద్దతిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరు కిషోర్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగా సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు వ్యవసాయ కార్మికులకు రైతందానికి తీవ్రమైన నష్టం చేస్తుందని పేర్కొన్నారు. 2004వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వి బి జి రామ్‌గా పేరు మార్చు అందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇవ్వాలని చట్టం తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలకు అందకుండా కుట్ర చేస్తుందని అదేవిధంగా రైతాంగానికి కనీసం మద్దతు ధర ఇవ్వకుండా రైతు వ్యతిరేక కట్టాలని తీసుకొస్తూ రైతాంగాన్ని తీవ్ర నష్టం చేసే విధంగా చేస్తుందని కార్మికులకు వారి హక్కులను కాలరాస్తూ 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులనుప్రజా సంఘాలు దళిత సంఘాలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# స్లాబ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు** జెపి కాలనీ, ఆల్విన్ కాలనీ, బండల మల్లన్న దేవాలయం పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వ్యాపార సముదాయం స్లాబ్ నిర్మాణ పనులను ఆదివారం ఉదయం పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, నిర్వహణ కోసం సొంత నిధులతో వ్యాపార సముదాయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి దేవాలయాలలో నిర్వహించిన ఆషాడమాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు..

**పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్**



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):**-తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిక్సూచిగా నిలుస్తున్నారని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ మీడియాతో అన్నారు. తెలంగాణలో ప్రతి గ్రామానికి డిజిటల్ కనెక్టివిటీ అందించాలనే లక్ష్యంతో టీ-ఫైబర్ ద్వారా ఇంటింటికీ వేగవంతమైన ఇంటర్నెట్, డిజిటల్ విద్య, వైద్య సేవలు, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఐటి పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేస్తున్న కృషి వల్ల రాష్ట్రానికి ప్రతి సంవత్సరం 1000 కోట్లు ఆదా అవుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో గ్రామీణ తెలంగాణను డిజిటల్ తెలంగాణగా మార్చడంలో టీ-ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గాండ్ల మోహన్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రామగిరి మండలం లోని రత్నాపూర్ గ్రామపంచాయతీ లో కోక కోలా కంపెనీ ఏర్పాటు చేయడం జరుగుతుందని సుమారు ?700 కోట్ల విలువైన పారిశ్రామిక/కంపెనీ సంబంధిత పనులతో పాటు, మొత్తం దాదాపు ?1,000 కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు గాండ్ల మోహన్ అన్నారు. రోడ్లు, మౌలిక వసతులు, పారిశ్రామిక అభివృద్ధి, విద్య, డిజిటల్ కనెక్టివిటీ, ప్రజా సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. మంథని అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చూపుతున్న ప్రత్యేక చొరవ, రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని గాండ్ల మోహన్ పేర్కొన్నారు.

# సంఘ సభ్యుడికి బీమా సొమ్ము అందజేత....



**తిమ్మాపూర్, ఆగస్టు9(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూలోని శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘ సభ్యుడు కాల్వ ఇంద్రసేన ఇటీవల మృతి చెందగా సంఘంలో వారి భీమా డబ్బులు మొత్తం1,09,948/-రూపాయలను వారి భార్య రాధికకు అందించారు. సమితి ఉపాధ్యక్షులు ఏలల సదానందం, సంఘం అధ్యక్షుడు జప దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు చల్ల లక్ష్మణ్ ,చల్ల శ్రీనివాస్ గంజి సంజీవ్ ,చిందం మల్లేశం ,గుడిపాటి లక్ష్మారెడ్డి, చిందం చంద్రయ్య తమన వేణి ఓదెలు, చౌదరి పరశురాములు,సిల్ల పర్షయ్య , గోపు తిరుపతి రెడ్డి, సంఘం ణేఅకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్, భీమా డబ్బులు అందజేసిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలు

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్**

**ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణలో ఎమ్మెల్యే విజయరమణారావు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ,ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు,గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుమలేష్,జనరల్ సెక్రెటరీ ఆయుబ్ మహమ్మద్, రాకేష్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్, దేవేందర్ తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# " బద్లావ్ జరూరి హై " మార్పు కరపత్రం ఆవిష్కరణ



**ఇల్లంతకుంట, ఆగస్టు9(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇలంతకుంట మండలం పొత్తూరులో సిపిఐ నాయకులు కరపత్ర ఆవిష్కరణ చేశారు. మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చిందని, సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే "బద్లావ్ జరూరీ హై" ర్యాలీలతో ముగుస్తాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరుగే పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను, నేటి బైక్ ర్యాలీని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టి, సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తెచ్చి, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రతి యువకుడికి ఉద్యోగం, మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలి అన్నారు. బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అలాగే దళిత ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి. మహిళలలకు రక్షణ తోపాటు దేశ ప్రజలకు అన్యాయం చేస్తే వామపక్ష పార్టీలుగా పోరాటంలో ముందుండి కొట్లాటకు సిద్ధపడతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద అనిల్ కుమార్, మండల నాయకులు బండారి చందు, దొమ్మటి శ్రీహరి, గుంటి బీరయ్య, శనిగరం శ్రీనివాస్, జుట్టు పవన్, బండారి రవి, ఇరుమళ్ళ రాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు

**ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు9(ది క్రైమ్ న్యూస్):** నగరంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మున్నూరు కాపు మహిళలు పెద్ద ఎత్తున నైవేద్యాలతో కూడిన బోనాలను తలపైకెత్తుకుని తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, డీజే పాటల నడుమ కాలనీ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కాలనీ శివార్లలోని పోచమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్, ప్రముఖ నాయకులు పురమళ్ళ శ్రీనివాస్, ఆకుల ప్రకాష్, కర్ర రాజశేఖర్, నలువాల రవీందర్, వాసాల హరీష్, పసుల చరణ్, ప్రశాంత్, దీపక్ పాల్గొన్నారు. అలాగే మున్నూరు కాపు సంఘం నాయకులు నలువాల రాజేందర్, తోట రాజేందర్, గుండా సతీష్, ఆకుల సుదర్శన్, కటకం రమేష్, నర్సింగ్, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

## ● ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి



**ఖమ్మం ప్రతినిధి,(ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 09:** ఖమ్మం గిరిజన భవన్ నందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం అధికారికంగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలోత్ రామదాసు నాయక్ వైరా ఎం ఎల్ ఏ, మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకాలంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, గిరిజన జాతులకు సమన్వయం చేయాలని, ప్రభుత్వం ఆదివాసులకు ఉపాధి కల్పించేందుకు అనేక రకాల పథకాలు ఉద్యోగాలు ఇస్తుందని, గిరిజన బిడ్డలు చదువులో రాణించాలని, గిరిజన పండుగలు, గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని వారు ప్రసంగిస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులు బానోత్ వీరు నాయక్, టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత హక్కులు, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉండాలని, అన్ని గిరిజన తెగలకు సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు భూక్య వీరభద్రం, శ్రీ రామ్మూర్తి నాయక్, ఏ ఐ బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రామ్మూర్తి నాయక్, కిషన్ నాయక్, వీరన్న, బస్కినాయక్ ఏ ఐ బి ఎస్ ఎస్, భీముడు నాయక్ ఏ ఐ బి ఎస్ ఎస్ నాయకులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి ఎస్ టి టి ఎఫ్ మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు టి ఎస్ టి టి ఎఫ్ బద్రు నాయక్, బంజారా నాయకులు రాంబాబు, తారా దేవి ఏ ఐ బి ఎస్ ఎస్ మహిళా అధ్యక్షురాలు, సేవాలాల్ సేన విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, మంగీలాల్ జాదవ్ లైవ్, టి ఎస్ టి టి ఎఫ్ ఉపాధ్యాయ నాయకులు రాందాస్, సీతారాం, రమేష్, బాలాజీ, రాంజీ, మత్రు నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిది

**- ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి- ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**





**రామగిరి, ఆగస్టు09(ది క్రైమ్ న్యూస్):-** కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ పునాది లాంటిదని,దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేస్తున్న కృషి కారణమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ అన్నారు.ఆదివారం రామగిరి మండల కేంద్రంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అరెల్లి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే కేక్ కట్ చేసి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీను బాబు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కల్గిన నాయకునిగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత పది సంవత్సరాలు పార్టీ అధికారం లేనప్పుడు పార్టీ అభ్యున్నతి కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు చాలా కష్ట పడ్డారని గుర్తి చేశారు. ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. యువతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి యువ నాయకులు ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతకు అండగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామమూర్తి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు బంధారి సదానంద్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదేలు, తీగల సమ్మయ్య, సర్పంచ్ లు వనం రామచంద్ర రావు, పుల్లెల కొమరయ్య, ఇల్లందుల సంజీవ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూర్ అవినాష్, గణపతి, కాల్వ శ్రీను, మల్లేష్, రమేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప సర్పంచ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢమాసం గోరింటాకు.. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక

**● సంప్రదాయ పరిరక్షణతో పాటు మహిళా సాధికారతే లక్ష్యం ● ఫ్యామిలీ అండ్ ఉమెన్ ఆక్టివిటీ చైర్మన్ లయన్ మర్రి శరణ్య**



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఫ్యామిలీ, ఉమెన్ యాక్టివిటీ చైర్మన్ లయన్ మర్రి శరణ్య ఆధ్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా గోరింటాకు పండుగ కార్యక్రమాన్ని ఆదివారం సెంటినరీ కాలనీలోనీ వారి గృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, మహిళా కుటుంబ సభ్యులు,సింగరేణి మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని గోరింటాకు పెట్టుకుని సాంప్రదాయ ఆచారాలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా లయన్ మర్రి శరణ్య మాట్లాడుతూ, ఆషాఢమాసం గోరింటాకు పండుగ మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఆధునిక జీవనశైలిలో మన సంప్రదాయాలను మరచిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మహిళలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి మధ్య ఆత్మీయత, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మహిళా సాధికారతను ప్రోత్సహించవచ్చని తెలిపారు. మహిళా సాధికారత కేవలం ఆర్థిక స్వావలంబనకే పరిమితం కాదని, మహిళలు తమ ప్రతిభను, ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ప్రోత్సహించడం కూడా సాధికారతలో భాగమేనని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు కుటుంబ సభ్యులు, మహిళల కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్ మర్రి శరణ్యను క్లబ్ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు డా. శరణ్య మారుతి యాదవ్, చైర్ పర్సన్ పట్నం వసుంధర, మాచర్ల లావణ్య , అనూష, మానస, మహిళా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ పంచముఖ హనుమాన్ స్వామివారిని దర్శించుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం టొరెన్స్‌లో ఉన్న శ్రీ పంచముఖ హనుమాన్ టెంపుల్, రిలీజియస్ అకాడమీలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ , పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, సిరిపురం ప్రసాద్ లు శ్రీ పంచముఖ హనుమాన్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహాచార్య చెరుకుపల్లి, మంథని కి చెందిన రామడుగు శ్రీరాములు అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్ట మధూకర్, రఘువీర్ సింగ్ లని ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంథని ప్రాంతానికి చెందిన రామడుగు శ్రీరాములు అయ్యగారు అమెరికాలో ఆధ్యాత్మిక సేవలను కొనసాగిస్తూ శ్రీ పంచముఖ హనుమాన్ స్వామివారి ఆలయంలో భక్తులకు పూజా కార్యక్రమాలు, ధార్మిక సేవలు అందిస్తుండటం విశేషం.ఈ సందర్భంగా పుట్ట మధూకర్ ఆలయ విశిష్టతను, అక్కడ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఆబాది జమ్మికుంటలో పిచ్చికుక్కల స్వైరవిహారం..

**- భయాందోళనలో స్థానికులు..**




**జమ్మికుంట ఆగస్టు 9 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట ప్రాంతంలో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారుల వెంట పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కుక్కల బెడద మరింత పెరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లోకి రావడానికి ప్రజలు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, ఉదయం--సాయంత్రం నడకకు వెళ్లే వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిచ్చికుక్కల కారణంగా ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ప్రమాదం పొంచి ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గ టి యూ డబల్యు జె (ఐ జే యు) సమావేశం



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) పటాన్‌చెరు:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు పదకొండొవ తేదీ మంగళవారం ఉదయం పదకొండు గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా , ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్ తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ సమావేశానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ కె ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు. ఆసిఫ్, ఎలక్ట్రానిక్ మీడియా సెక్రెటరీ చెన్న బసవేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, జర్నలిస్టుల సమస్యలు, సంఘం బలోపేతం, నియోజకవర్గ స్థాయిలో కార్యవర్గ ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు.

## తీజ్ పండుగఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం తండా, రాంపూర్ తండాలో ఘనంగా నిర్వహించిన "తీజ్" పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా బంజారా సోదర సోదరీమణులందరికీ తీజ్‌పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం, వారి ఆనందోత్సాహాల్లో భాగస్వాములయ్యారు. తీజ్ పండుగలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో పెంచిన గోదుమగడ్డి బుట్టలను (తీజ్) ఎత్తుకుని, బంజారా సోదరీమణులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశభక్తి పెంపొందించే పాటలను తీయాలి

**ఎన్సీపీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్**



**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):** దేశభక్తి పెంపొందించే పాటలను తీయాలి అని ఎన్సీపీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో వందేమాతరం దేశభక్తి గీతాన్ని ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవ ఆధ్వర్యంలో షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ.. పులిపాక దేవా దేశభక్తిని పెంచే ఇటువంటి పాటలను మరిన్ని తీయాలని సూచించారు. అలాగే ప్రజలు ఈ పాటను ఆదరించాలని కోరారు. ఈ పాట గుండారం గ్రామం శివారులోని రిజర్వాయర్, జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల వద్ద సాంగ్‌ను షూట్ చేశారు. ఈ కార్యక్రమం లో దాసరి రామస్వామి, జబ్బార్ ఖాన్ వీర్ల ప్రశాంత్, మ్యాజిక్ శశి, తజావత్ పవన్ కళ్యాణ్, ఆసంపల్లి సౌమ్య, మడిపోజు మౌనిక, మరి పోజు మానస, గుగులోతు ఝాన్సీ, శివ, ఉప్పు నారాయణ. తదితరులు నటించారు.

## ఆదివాసీ దినోత్సవనీ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు



**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రపంచ ఆదివాసీ దినోత్సవనీ బాన్స్ వాడ మండలం హన్మాజీ పేట్ గ్రామం లో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది ముందుగా కొమరం భీమ్ విగ్రహనికి పూలమాల వేసిన అనంతరం కామారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొంకి గణేష్ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జల్.జంగల్. జామిన్ కోసం ఆదివాసీలు పోరాటం చేయడం ద్వారా నాడు 1992 సంవత్సరాము ప్రపంచ ఐక్య రాజ్య సమితి ఆదివాసీలకు ఒక్క గుర్తింపు ఇవ్వడం జరిగింది అదే డిసెంబర్. 09 దీనిని ప్రపంచ ఆదివాసీ దినోత్సవము జరుపుకుంటాము కావున ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లావణ్య వెంకగౌడ్. ఏర్రవట్టి సాయిబాబా. ఉప సర్పచ్ బాబ్యా నాయక్. సంజీవ్.వార్డ్ మెంబర్ లు. కొంకి సుశీల.బాల్ రాజు తుకారాం.బాగయ్యా. ఆదివాసీ నాయకపోడు గ్రామ అద్యక్షులు శంకర్. పెంకటి గణేష్ సుభాష్ గంగాధర్.సాయిలు.కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో బోనాల పండుగ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలోని అమ్మవారి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో అట్టేపల్లి రామప్రభు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకుని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా వస్తున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. పండుగ సందర్భంగా కాలనీలలో భక్తులతో సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో ఆలయాలకు చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజశేఖర్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, రాజు, ప్రసాద్, శ్రీను, ప్రదీప్, సాయి గౌడ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వేల్పుల రాజశేఖర్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, రాజు, ప్రసాద్, శ్రీను, ప్రదీప్, సాయి గౌడ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్: మార్పు కోసమే జనచైతన్య యాత్రలు..

**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఉచిత బస్సు హామీ తప్ప ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. సిపిఐ జనచైతన్య యాత్రలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మల్లవరం, మధిర మరియు మడుపల్లి గ్రామాలలో యాత్ర నిర్వహించారు. పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు కాలేదని, రుణమాఫీ అసంపూర్తిగానే జరిగిందన్నారు. పంటల బీమా, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, తులం బంగారం సహా పలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు పడుతుండటంతో రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాలనను గమనిస్తున్నారని ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగాలన్నారు. జంతర్ మంతర్ లో యువత సాగించిన పోరాటం మోడీకి షాక్ ఇవ్వడమే కాక భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తాము ఏం చేసినా చెల్లుబాటు అవుతుందిలే అన్న నిరంకుశ ధోరణిలో వ్యవహరిస్తున్న మోడీ ఇప్పటికైనా యువతను వేధించడం మానుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో మోడీ సర్కార్ చెలగాటమాడుతుందని హేమలతారావు ఆరోపించారు. మోడీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని కేవలం మతం పేరుతో ప్రజలను విభజించి లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఉన్మాదం తలకెక్కి ఉద్యోగ కార్మిక వర్గాలలోను మత వివక్షతో ఇబ్బందులు పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల జమ, వ్యవసాయాన్ని



లాభసాటిగా మార్చడం సహా ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపుతూ ప్రజలను బతకలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు చైతన్యవంతులై మార్పు దిశగా ఆలోచన చేయాలని లేని పక్షంలో దేశ భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుందన్నారు. మార్పు అత్యంత వేగంగా జరగాలని సిపిఐ కోరుతుందని ఆ దిశగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని హేమంతరావు తెలిపారు. మల్లవరం, మడిపల్లి గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరులు ఊట్ల సాంబయ్య, మందడపు నాగేశ్వరరావు, మచ్చా హనుమంతరావు స్మారక స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రరాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, బెజవాడ రవి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, ఎం ఏ రహీం, యంగల ఆనందరావు, ప్రజా సంఘాల బాధ్యులు బత్తినేని నీరజ, ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్ పగిళ్ల వీరభద్రం, తాటి నిర్మల, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలి

- ఘనంగా 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన మోత్కూరి అవినాష్ గౌడ్

**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో ఆదివారం 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుల ఆదేశాల మేరకు రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం యువతను ఉద్దేశించి మోత్కూరి అవినాష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువతకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి యువత చేతుల్లోనే ఉందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ఒర్రె సదయ్య, సీనియర్ నాయకులు విరవేన రాజా మౌళి గౌడ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ కలువల రఘుపతి, టౌన్ ఉపాధ్యక్షులు ఎండి జుబేర్, కల్వచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేండ్ల కృష్ణమూర్తి,



ఉపసర్పంచ్ కస్పా మహేందర్ పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు బోగే ప్రకాష్, మర్కొండ సంతోష్ గౌడ్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, మోత్కూరి వెంకటేష్ గౌడ్, పడాల ప్రసాద్ గౌడ్, సూరం లక్ష్మణ్, ఆరెల్లి మహేందర్, గెట్టేముక్కుల మల్లేష్ గౌడ్, కన్నూరి శ్రీకాంత్, లోంకకేసరం గ్రామ యూత్ ప్రెసిడెంట్ రమేష్ కన్న, గోనె రాము, పన్నూరు గ్రామ యూత్ కార్యదర్శి పంజాల రాకేష్, ముక్కెర సంజయ్ గౌడ్, కుంట చక్రి, రాజాపూర్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ మాటేటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రవితేజ, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్‌ను మరింత బలోపేతం గడ్డమీది మహేష్

**కామారెడ్డి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా నియామకం అయిన అనంతరం తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో గడ్డమీది మహేష్ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ 1వ వార్డు నుంచి రెండు సార్లు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించానని, మొదటిసారి తన భార్య రాణి విజయం సాధించగా, రెండోసారి కాంగ్రెస్ పార్టీ తరఫున తాను విజయం సాధించినట్లు తెలిపారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దానసరి అనసూయ (సీతక్క)లకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కు కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సేవాదళ్‌ను బలోపేతం చేసేందుకు నూతన మండల, నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల



జితేందర్ సలహాలు, సూచనల మేరకు కమిటీలను ఏర్పాటు చేసి, ఇటీవల గాంధీ భవన్‌లో నూతన మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరేలా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని గడ్డమీది మహేష్ తెలిపారు. కామారెడ్డి జిల్లా మండల వారిగా పేర్లు వివరించారు. కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు, మెహర్ బాబా గౌడ్, కామారెడ్డి మండల్ అధ్యక్షులు చెట్కూరి ప్రణీత్, బిక్నూర్ మండల్ గిజ్జువెల్లి మాధవరెడ్డి, మాచారెడ్డి మండల్ మలోత్ మహేష్, రాజంపేట మండల్ వేణుగోపాల్ చారి, దోమకొండ మండల్ ప్రవీణ్, బిబిపేట్ మండల్ కాలకుంట్ల రాజు, కామారెడ్డి టౌన్ వడ్డే సుదర్శన్, పాల్వంచ మండలం వడ్ల హరీష్. అని తెలిపారు.

# పేదల కోసం పాత బట్టలు సేకరణ

## లంక కొండయ్య సేవలు అభినందనీయం







**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఎన్నో ఏళ్ళుగా కుట్టించుకొని లేదా రెడీమేడ్ కొనుక్కొని బీరువాలో దాచిన బట్టలు కొన్నాళ్ళకు వాటిపై మోజు తీరి,వాటిని అలా వదిలేస్తాం. అలాంటి అదనపు దుస్తులు మరొకరికి ఉపయోగపడతాయి అని అంటారు సంఘ సేవకులు లంకా కొండయ్య,ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మధిర పట్టణంలోని స్థానిక అజాద్ రోడ్డులో ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశా మిత్ర)లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం, హెల్పింగ్ హోమ్ ద్వారా దయార్దులు ఇళ్ళలో మిగిలిన అదనపు దుస్తులు, అదనపు వస్తువులు నిరుపేదలకు కొండయ్య చేతుల మీదుగా పంపిణి చేస్తున్నారు,ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పేదలకు అనాధలకు దుస్తులు పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించి వితరణ చేసిన దాతలు ప్రముఖ కమ్మజన సేవా సమితి సభ్యులు, రైతుసోదర్లు (కాంట్రాక్టర్ )కర్నాటి అశోక్ సీనియర్ వయోవృద్ధులు చావా లక్ష్మణరావు శ్రీనగర్ కాలనీ, జగధాంభ సిల్క్ యజమాని తల్లపురెడ్డి వెంకటేశ్వరెడ్డి, దమ్మలపాటి శ్రీనివాసరావు, బెజ్జర్ల రమేష్ ఇంకా అనేక మంది దాతలు కొండయ్య గృహం వద్ద అందించగా వాటిని నిరుపేదలు, నిరుద్యోగులకు ఇస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కరు మానవ సేవే మాధవ సేవగా భావించి ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలి అని దాతలు కర్ణాటి అశోక్ తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

## మంథని సిఐ బి.స్వామి





**రామగిరి, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):-** శాంతి భద్రతలను పరిరక్షించేందుకే గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని మంథని సీఐ బి.స్వామి అన్నారు. ఆదివారం రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజాపూర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి ప్రజలకు నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైన అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరు కూడ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వరాదని సూచించారు. అనంతరం వాహనాల తనిఖీ చేసి నంబర్ ప్లేట్‌లేని, సరైన పత్రాలు లేని 9 వాహనాలు గుర్తించి సీజ్ చేశారు. సైబర్ క్రైం, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్‌రూల్స్, కొత్త చట్టాల పై అవగాహన, మూఢ నమ్మకాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీనెంబర్ ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి,ముత్తారం ఎస్సై లు తాడవేని శ్రీనివాస్, రవి కుమార్,సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి –కొమురయ్య, ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ ధర్నా చేస్తేనే రైతులకు సాగునీరు

## - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్






**లక్సెట్టిపేట, ఆగష్టు 9 (ది క్రైమ్ న్యూస్):** బీజేపీ ధర్నా చేస్తేనే రైతులకు కడెం ప్రాజెక్ట్ నుంచి సాగునీరు విడుదలయిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేరబెల్లి రఘునాథ్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐబీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంటే, మరోవైపు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అప్పటి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేయకుండా నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. నెల క్రితం సాగునీరు విడుదల చేయాల్సి ఉండగా నేటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు రైతులను ఎలా దోచుకుందామనే ఆలోచన తప్ప రైతుల సమస్యలను పరిష్కరించే తీరికే లేదన్నారు.కడెం కాలువకు మరమ్మతులు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. ప్రధాన కాలువ, పిల్ల కాలువల ద్వారా నీరు పంటలకు సక్రమంగా అందటం లేదని వాపోయారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ లు రైతుల నుంచి బస్తాకు 2 నుంచి 4 కిలోల ధాన్యం కట్టింగ్ పెట్టి దోచుకున్నాయని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరపు వెంకట రమణ రావు, గోపతి రాజయ్య, మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య, ఎనగందుల కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్ రావు, గుండా ప్రభాకర్, వీరమళ్ళ హరి గోపాల్, సురేష్, సిద్ధార్థ, సంతోష్, వెంకట రమణ, స్వప్న రాణి తదితరులు పాల్గొన్నారు.


# మైసమ్మ ఆలయంలో జరిగిన బోనాల మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు





**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఆషాఢమాసం సందర్భంగా హైదరాబాద్ ఎల్ బి నగర్ ఖిల్లా మైసమ్మ ఆలయంలో జరిగిన బోనాల మహోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.దఅనంతరం హైదరాబాద్, జియాగూడ సబ్జీ మండి మహంకాళి ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు మహంకాళి అమ్మవారి బోనాల పండుగకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం, మొదటగా మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఆలయ గజరాజు గజమాలతో పోచారం ని ఘనంగా సత్కరించి, ఆశీర్వదిస్తూ వారికి స్వాగతం పలికింది. ఈ సందర్భంగా పోచారం, మాట్లాడుతూ. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ, సాంప్రదాయాలను పరిరక్షించడంలో కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వగలరు



**కామారెడ్డి ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ పట్టణంలోని జామా మసీద్ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ వద్ద గుర్తుతెలియని ఒక మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 35 నుండి 45 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా. మృతుడి ఎత్తు సుమారు 5 అడుగులు ఉండి, కోల ముఖం, నలుపు రంగు గడ్డం వెంట్రుకలు, చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడు. మృతుడు గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు.మృతుడు కొంతకాలంగా భిక్షాటన చేస్తూ జీవిస్తున్న వ్యక్తిగా స్థానికుల ద్వారా తెలుస్తోంది.మృతుడి వివరాలు, ఆచూకీ లేదా బంధువుల సమాచారం తెలిసిన వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించి సమాచారం అందించగలరు. 87126 86167, 87126 66243 బాన్సువాడ పోలీసులు.

# అమ్మవారి పూజల్లో జెమ్మి దేవేందర్...



**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) దూలపల్లి, ఆగస్టు 9:** బోనాల పండుగ సందర్భంగా దూలపల్లి డివిజన్‌లో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజల్లో మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెమ్మి దేవేందర్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఋషిరాజు, హేమంత్, నరేష్, మధు, సురేందర్, అజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మర్స్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ బోనాలు వేడుకలు

**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులందరూ కలిసి ఆదివారం నాడు కట్ట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం స్విమ్మర్స్ అందరూ కలసి నిర్వహించే బోనాల వేడుకలు మధిర చెరువు కట్ట వద్ద అసోసియేషన్ మహిళలు ముందుగా అమ్మవారిని చీర సారేలతో అలంకరించి బోన సమర్పించారు. తదనంతరం ఆషాడం గోరింటాకు మహిళలు అందరూ అలంకరించుకున్నారు. శ్రీనిధి డిగ్రీ కళాశాల వద్ద వెన్యు ఏర్పాటు వేసుకొని 11గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది చిన్నపిల్లలు పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు,ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన మిరియాల వెంకటరమణ గుప్తా రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్విమ్మర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ పట్టణానికి త్వరలో ఇండోర్ స్టేడియం వద్ద స్విమ్మింగ్ పూల్ రాబోతుందని శుభవార్త తెలియజేశారు. విచ్చేసిన అతిధులందరికి పసందైన శాఖాహారం మరియు మాంసాహారం విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగిశెట్టి శ్రీనివాసరావు శీలం శ్రీనివాసరెడ్డి కస్తాల సతీష్ దుర్గాప్రసాద్ జింకల కోటేశ్వరరావు చుక్కా రాంబాబు కొలగాని ప్రసాద్ వెలివేల శ్రీధర్ నోముల మల్లాచారి మేకల ఉపేంద్ర బూస కోటేశ్వరరావు లింగంపల్లి అప్పారావు ఇన్నైల్ రాము గండూరి రాంబాబు పల్లపోతు ప్రసాదరావు జంగా శ్రీనివాస్ రెడ్డి ఉప్పెల సాంబశివారెడ్డి చల్లా సత్యనారాయణ చెరుకూరి కృష్ణారావు జనార్ధన్ వేముల సునీల్ కటికల సీతారాంరెడ్డి ఎర్రమల కోటిరెడ్డి అబ్దుల్ హనీఫ్ షేక్ సుకూర్ మునగాల తిరుపతిరెడ్డి కలర్స్ పాషా తూములూరి రాజా అంకమరావు ఆలా ప్రసాద్ వేముల నవీన్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు కొలగాని శ్రీనివాసరావు వేముల ఆంజనేయులు గొల్లపల్లి శ్రీనివాసచారి ఆదూరి అబ్రహం కంచి పోగు ఆదం టీవీ రెడ్డి లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జనగాం వెంకన్వేమిరెడ్డి డి రవీందర్ రెడ్డి ఫైర్ పిచ్చిరెడ్డి వీరయ్య చలువాది రాజశేఖర్ చిట్యాల శేషు బంటి భీమవరపు రాజ్ కుమార్ రెడ్డి సముద్రాల ఉపేంద్ర మస్తాన్





రెడ్డి ఊటుకూరు భాస్కరరావు బనిగండ్లపాటి మూర్తి కటకం రాంబాబు జల్లిపల్లి ప్రసాద్ పరమేశ్వరి స్వీట్స్ మురళి షేక్ జానీ చౌదరయ్య పిల్లి నరసింహారావు గుర్రాల జనార్దన్ రెడ్డి శాఖమూడి బ్రహ్మయ్య వందనపు శ్రీనివాసరావు మడిపల్లి రెడ్డి లింగాల శ్రీను వట్టె సైదులు లింగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక: వి. జగదీశ్వర్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాల్లో ఆదివారం బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ ఆయా ఆలయాలను సందర్శించి స్థానిక ప్రజలు, నియోజకవర్గ నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి, కుటుంబ సభ్యులతో పాటు సమాజం మొత్తం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకోవడం బోనాల పండుగ ప్రత్యేకత అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారికి బోనాలు సమర్పించడం, పోతరాజుల నృత్యాలు, డప్పుల మోతలు, భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ఇవన్నీ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన అందాన్ని తీసుకువస్తాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భాస్కర స్కూల్‌లో తెలంగాణ బోనాల పండుగ వేడుకలు



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వివిధ వేషధారణలు, పోతురాజుల వేషాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోనాల జాతరను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో వివిధ వేషధారణల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో తెలంగాణ బోనాల పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల ప్రదర్శనలను మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, మన సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మేనేజ్‌మెంట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోనాల బందోబస్తుపై పోలీసుల ప్రత్యేక దృష్టి




**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బోనాల పండుగ బందోబస్తు నేపథ్యంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ ఉదయ్ రెడ్డి ఆదివారం పాపిరెడ్డికాలనీలోని బీరప్ప ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులతో మాట్లాడి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేశారు. ఆలయానికి సంబంధించిన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి సెక్టార్ ఎస్ఐ ఆలయ నిర్వాహకులు, యువత, వివిధ వర్గాల ప్రతినిధులు, స్థానిక పెద్దలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించాలని డీసీపీ సూచించారు. సెక్టార్ పరిధిలో ఏదైనా సమస్య తలెత్తితే పెట్రోలింగ్ వాహనాల ద్వారా మాత్రమే కాకుండా స్థానిక ప్రజలు, ఆలయ నిర్వాహకుల ద్వారా ముందుగానే సంబంధిత సెక్టార్ ఎస్ఐ దృష్టికి వచ్చే విధంగా ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రతి సెక్టార్ ఎస్ఐ తమ పరిధిలోని ఆలయ నిర్వాహకులు, యువత, సామాజిక వర్గాల ప్రతినిధులకు తమ మొబైల్ నంబర్లను అందుబాటులో ఉంచాలని, వారితో క్రమం తప్పకుండా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడైనా అందుబాటులో ఉంటూ సమస్యలు, అనుమానాస్పద పరిణామాలపై తక్షణ సమాచారం తీసుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పోలీసు శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

## భౌరంపేట్‌లో కనువిందు చేసిన బోనాల బండి..




**కుత్బుల్లాపూర్, భౌరంపేట్, ఆగస్టు 9 (ది క్రైమ్ న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా భౌరంపేట్‌లో ప్రత్యేకంగా అలంకరించిన బోనాల బండి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల పూలు, విద్యుద్దీపాలతో సుందరంగా ముస్తాబు చేసిన బోనాల బండిని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి బోనాల బండి ఊరేగింపును ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా భౌరంపేట్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కరీంనగర్‌లో మాదిగ మహాశక్తి ముఖ్య నాయకుల సమావేశం



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 09(ది క్రైమ్ న్యూస్):** మాదిగ మహాశక్తి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాదిగ మహాశక్తి కార్యవర్గ సభ్యులు ఆసంపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘ బలోపేతం, దళిత మాదిగల భవిష్యత్తు కార్యాచరణపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో దళిత మాదిగ మహాశక్తి సంఘ సభ్యులు కనకం విద్యాసాగర్, సీనియర్ దళిత సంఘ నాయకులు ఘోష్కి శంకరన్న, కరీంనగర్ పట్టణ వాస్తవ్యులు, దళిత సీనియర్ నాయకులు కొయ్యడ వినోద్ కుమార్ పాల్గొన్నారు.అలాగే టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ సముద్రాల లక్ష్మణ్, భీమ్ ఆర్మీ చీఫ్ సెక్రెటరీ వాసాల శ్రీనివాస్ రావణ్, మానకొండూరు మాజీ జెడ్పీటీసీ కోండ్ర సంపత్, కొత్తపల్లి నివాసి, దళిత సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దుబ్బాసి కుమార్, మైసాని మనోహర్, దుబ్బాసి చందు, కనుకుంట్ల నరేష్, ఇసాక్, రవి, ప్రణయ్, సుంకే ప్రవీణ్, కందుకూరి నితీష్‌లతో పాటు పలువురు దళిత సంఘాల అభిమానులు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

## అమ్మవారి పూజల్లో బైరి శివకుమార్‌గౌడ్..



**కుత్బుల్లాపూర్, కొంపల్లి, ఆగస్టు 9 (ది క్రైమ్ న్యూస్):** బోనాల పండుగను పురస్కరించుకుని దూలపల్లి డివిజన్‌లో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో 289వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం డివిజన్‌లోని పలు కాలనీల్లో ఉన్న ఆలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతల నాగరాజు, శేఖర్ యాదవ్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం తండాలో ఘనంగా తీజ్ పండుగ ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**కామారెడ్డి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని పోచారం తండాలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహించన బాజిరెడ్డి గోవర్ధన్ పోచారం తండా లోనరేష్ రాథోడ్ తన స్వగృహమునందు కార్యక్రమాన్ని బాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యఅతిథిగా బాజిరెడ్డి గోవర్ధన్, జుబెర్, మొరిల్ శ్రీనివాస్, బీర్కూరు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, అంజిరెడ్డి, విచ్చేసి కార్యక్రమాన్ని శుభప్రదం చేశారు. ఇట్టి కార్యక్రమంలో రామచందర్, తెల్ల రవి, సుదం, గంధపు సాగర్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు....



**బెజ్జెంకి, ఆగస్టు9 (ది క్రైం న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం బేగంపేటకు చెందిన ఆర్మీ జవాన్ బొల్లం సత్తయ్య అంత్యక్రియలు ఆదివారం అధికారిక లాంచనాలతో నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఢిల్లీలోని ఆసుపత్రిలో సత్తయ్య మృతిచెందగా మృతదేహాన్ని ఆదివారం ఉదయం స్వగ్రామానికి తరలించారు. చివరి చూపు కోసం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరవగా స్మశాన వాటికలో చితిపై పెట్టిన మృతదేహంపై త్రివర్ణ పతాకం కప్పి నివాళులర్పించారు. పోలీసులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపిన అనంతరం మృతుడి కుటుంబీకులు చితికి నిప్పటించారు.

## వైభవంగా బోనాలు.. కనువిందు చేసిన తొట్టెల ఊరేగింపు...




**కుత్బుల్లాపూర్, కొంపల్లి, ఆగస్టు 9 (ది క్రైమ్ న్యూస్):** బోనాల పండుగను పురస్కరించుకుని దూలపల్లి డివిజన్‌లో బోనాలు, తొట్టెల ఊరేగింపు ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూర్గుబావి కుటుంబం ఆధ్వర్యంలో చేపట్టిన తొట్టెల ఊరేగింపులో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పుల మోతలు, భక్తుల నృత్యాలతో పరిసర ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత.....!



**మానకొండూర్, ఆగస్టు9(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో ఆదివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన వరికొప్పుల వెంకటేష్ అనే వ్యక్తి శ్రీనివాస్ నగర్ మానేరు వాగు నుండి తన ట్రాక్టర్ ద్వారా ఇసుకను కరీంనగర్ తరలిస్తుండగా సదాశివపల్లి వద్ద ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ పి.శ్రీలత హెచ్చరించారు.

# థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్నారా.. ? రోజు ఇలాంటివి తీసుకుంటే మేలు జరుగుతుంది..!

ఈ రోజుల్లో, థైరాయిడ్ సమస్యలు మహిళల్లో చాలా సాధారణం అవుతున్నాయి. ఇది తీవ్రమైన జీవనశైలి వ్యాధి, ఇది చాలా కాలంగా సరైన ఆహారం మరియు నిశ్చల జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో కనిపిస్తుంది. నిజానికి, థైరాయిడ్ అనేది మన మెడపై ఉన్న ఒక చిన్న గ్రంథి, దీని ఆకారం సీతాకోకచిలుకలా ఉంటుంది. కొన్ని ముఖ్యమైన హార్మోన్ల ఉత్పత్తిలో ఈ గ్రంథి చాలా కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయనప్పుడు, అది తగినంత హార్మోన్లను విడుదల చేయదు. దీని వలన జీవక్రియ మందగిస్తుంది. లేదా వేగవంతం అవుతుంది. శరీరంలోని ఇతర హార్మోన్ల ఉత్పత్తిలో జీవక్రియ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ పనితీరు సరిగా లేకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. దీని కారణంగా మహిళలు క్రమం తప్పకుండా పీరియడ్స్, తీవ్రమైన నొప్పి, తిమ్మిరి, వంధ్యత్వం, అనేక ఇతర తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఒక మంచి విషయం ఏమిటంటే ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిలో కొన్ని ముఖ్యమైన మార్పులతో మీరు థైరాయిడ్ పనితీరును మెరుగుపరచవచ్చు. థైరాయిడ్‌తో బాధపడే స్త్రీలు వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని ఆహారాలను ఇక్కడ తెలుసుకుందాం.. మజ్జిగ తాగితే మంచిది.. మాంసకృత్తులు, కాల్షియం, విటమిన్ బి, అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న మజ్జిగ ప్రేగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన ప్రోబయోటిక్. ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. థైరాయిడ్ పనితీరు మెరుగుపడుతుంది. అనేక సమస్యలను దూరం చేస్తుంది. బీట్‌రూట్, క్యారెట్ జ్యూస్ తాగండి.. ఈ జ్యూస్‌లో విటమిన్ ఎ, బి, సి, ఐరన్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు లైకోపీన్, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల థైరాయిడ్ గ్రంధికి అవసరమైన పోషణ అందుతుంది. దాని పనితీరు మెరుగుపడుతుంది. ఆకుపచ్చ కూరగాయల జ్యూస్.. ఆకుకూరల రసంలో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో చాలా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని రక్తహీనత తొలగిపోయి రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా, అవి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో, లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మూలికల టీ.. మిల్క్ టీకి బదులుగా, చమోమిలే టీ, గ్రీన్ టీ, అల్లం టీ, ఫెన్నెల్, జీలకర్ర, ఆకుకూరల వంటి కొన్ని హెర్బల్ టీలు తాగడం థైరాయిడ్ మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను కూడా అందిస్తుంది. పసుపు పాలు.. ఇది ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన, చాలా ప్రయోజనకరమైన పానీయం. ఇది ప్రతిరోజూ పసుపు తాగాలని నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ పానీయం థైరాయిడ్ గ్రంథి వాపును తగ్గిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత మెరుగుపడుతుంది.

# అడపాదడపా ఉపవాసం చేస్తున్నారా.? అనారోగ్యాన్ని కొనితెచ్చుకున్నట్టే.. ఇదిగో క్లారిటీ..

ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్(అడపాదడపా ఉపవాసం) వల్ల గుండె జబ్బులు వస్తాయని, స్ట్రోక్ వస్తుందని గత నాలుగైదు రోజులుగా ఎన్నో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మనం ఆహారాన్ని తీసుకున్న వెంటనే నోట్లో నుంచే జీర్ణక్రియ అనేది ప్రారంభమవుతుంది. లాలాజలంలో టయలిన్ అనే ఎన్‌జైమ్ ఉంటుంది. మన జీర్ణాశయంలో 4 గంటల పాటు ఉండి అక్కడ జీర్ణాశయంలో ఉండే హైడ్రోక్లోరిక్ యాసిడ్.. కాలేయం నుంచి వచ్చే కాలేయ రసాలు బైల్ యాసిడ్స్, క్లోమం నుంచి వచ్చే ఎన్‌జైమ్‌లు అన్ని కూడా ఈ ఆహారంతో కలుస్తాయి. ఈ ప్రాసెస్ అంతా జరగడానికి జీర్ణాశయం నుంచి మన ఆహారం బయటకు వెళ్లడానికి 6 గంటల సమయం పడుతుంది. జీర్ణాశయం నుంచి ఆహారం కిందకు వెళ్తేనే మరలా మనకు ఆకలి వేసినట్టు అనిపిస్తుంది. కానీ అక్కడే మనం పప్పులో కాలేస్తాం. అసలైన జీర్ణ వ్యవస్థ.. అసలైన ఆహారం జీర్ణం కావడం 6 గంటల తర్వాతే ప్రారంభమవుతుంది. దీనిని ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అని అంటారు. ఈ ఆహారం జీర్ణకోశం నుంచి కిందకు వెళ్లిన తర్వాత దాదాపు 3 మీటర్ల పొడుగున ఉండే చిన్న ప్రేగుల ద్వారా వెళ్తూ ఉంటుంది. అప్పుడు మన ఆహారంలో ఉన్న పదార్థాల్ని గ్లూకోజ్ గానూ ప్రోటీన్ లాగానే విభజించి వాటిని చిన్న ప్రేగులలో ఉన్న విల్లై ద్వారా అబ్సార్బ్ చేసుకొని అవి మరలా బ్లడ్‌లో కలిసి లివర్‌కు వెళ్లి కొంత స్టోర్ అయ్యి మనకు శక్తిని ప్రసాదిస్తాయి. తరువాత మిగిలిన వ్యర్థ పదార్థాలు పెద్ద ప్రేగులోకి వెళ్లి వీలైనంత నీటిని పీల్చుకొని విసర్జన జరుగుతుంది. ఇలా జీర్ణం కావడానికి మొత్తం 24 గంటల సమయం పడుతుంది. మన శరీరానికి కావలసిన శక్తిని ప్రసాదించేది ఇంటర్ డైజెస్టివ్ ఫేస్ అనే 16 గంటల సమయమే.. మనం చాలామంది జీర్ణకోశంలో ఆహారం ఉంటేనే మనకి శక్తి వస్తుంది అని అనుకుంటాం అది తప్పు. మరి ఈ మధ్య కాలంలో ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేస్తే హార్ట్ స్ట్రోక్స్ వస్తాయంటూ వైరల్‌గా మారింది. దీన్ని వైద్యులు కొట్టిపారేశారు. చైనాలో ఓ 200 మందికి ఫోన్ చేసి ప్రశ్నలడిగి, అవే ప్రశ్నలు అమెరికాలో ఉండే 200 మందికి అడిగి ఇక గుండె జబ్బులు వస్తాయి అంటున్నారని.. కానీ వాస్తవానికి దీనికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు జతపరచలేదని.. ఇది ఒక బేసిక్ స్టడీ మాత్రమే కానీ దీనికి ఎటువంటి ప్రామాణికత లేదంటున్నారు. బాగా గమనించినట్లయితే చాలా జంతువులు, పక్షులు అన్నీ కూడా ఒక పూటనే తింటాయని.. మనుషుల మాదిరి చాలాసార్లు తినవంటున్నారు. తక్కువసార్లు తినడం వల్ల



జీర్ణ వ్యవస్థకు కొంచెం గ్యాప్ ఇవ్వడం వల్ల పేగులలో ఆహారం బాగా జీర్ణమయ్యి ఇంకా బాగా శరీరంలోకి అబ్సార్బ్ అవుతుంది అంటున్నారు. అందుకే ఇంటర్మిటెంట ఫాస్టింగ్ అనేది నిజంగా ఫాస్టింగ్ కాదని మామూలుగా చేయాల్సిన పనే అంటున్నారు. అది కాకపోతే మనం ఎక్కువసార్లు తినడం అలవాటు చేసుకున్నాం. శరీర నిర్మాణంలో జీర్ణాశయం అనేది ఒక స్టోరేజ్ పాయింట్. పాత కాలంలో ఆహారం సదా దొరకదు. కాబట్టి మనకు జీర్ణాశయం అనేది పరిణామ క్రమంలో డెవలప్ అయింది. అనగా మనం ఆహారాన్ని ఒకేసారి తీసుకొని దానిని నిదానంగా కిందికి పంపిస్తూ జీర్ణం జరగడానికి అలవాటు పడిపోయాం. కానీ ఈ మారిన నవీన యుగంలో ఆహారాన్ని బయట స్టోరేజ్ చేసే పరిస్థితి వచ్చింది. కాబట్టి మనకు ఎప్పుడు పడితే అప్పుడు ఆహారం దొరుకుతుంది. అందుకని ఎక్కువసార్లు మనం తినాల్సిన అవసరం లేదంటున్నారు. మనం ఎంత తినాలి అని అనుకుంటే.. అంతా మనకు కావలసిన, మనకు నచ్చిన పదార్థం ఒక పూట తిన్నా గాని 24 గంటలకు సరిపోతుందని అంటున్నారు.

# నోరూరించే పిజ్జా..! ఒక్క ముక్క మీ జీవితాన్ని ఏం చేస్తుందో తెలుసా..?



ప్రస్తుతం అత్యంత ప్రజాదరణ పొందిన జంక్ ఫుడ్స్‌లో పిజ్జా ఒకటి. పిజ్జాని చాలా మంది తరచూ తింటూ ఉంటారు. కానీ అది జంక్ ఫుడ్. టేస్టీకి చాలా మంచిది. కానీ ఆరోగ్యం కోసం కాదు. పిజ్జాతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. పిజ్జా అతిగా తినడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మొదటికే మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు. పిజ్జాలో సోడియం స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. మీరు ప్రతిరోజూ అలాంటి పిజ్జా తింటే, అది అధిక రక్తపోటుకు దారితీస్తుంది. మీరు ఒకేసారి మొత్తం పిజ్జా తింటే, మీరు మీ రోజువారీ సోడియం తీసుకోవడం అధికంగా చేస్తున్నారని అర్థం. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె సమస్యలను కలిగిస్తుంది. పిజ్జా తినడం వల్ల వచ్చే మరో ప్రమాదకరమైన వ్యాధి గుండెపోటు. మాంసాలతో తయారు చేసిన పిజ్జా తింటే, అది ఊబకాయం, కొన్ని క్యాన్సర్, గుండె సమస్యలను కలిగిస్తుంది. ఈ ప్రాసెస్ చేసిన మాంసాలను ఎక్కువగా తినడం గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. తరచుగా పిజ్జా తినడం వల్ల వచ్చే సమస్యలలో మధుమేహం ఒకటి. పిజ్జా తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగి క్రమంగా డయాబెటిస్‌గా మారుతుంది. పిజ్జా వంటి అధిక కొవ్వు ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం వల్ల కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దానికి తోడు బరువు విపరీతంగా పెరిగిపోతుంది. దీంతో ఇతర సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పిజ్జాతో ముందుగా వచ్చే అతి పెద్ద సమస్య మలబద్ధకం..! పిజ్జా కోసం వాడే మైదా సరిగా జీర్ణం కాదు. ఒక స్లైస్? చీజ్? పిజ్జాలో 400 కెలరీలు ఉంటాయి. ఒక్క స్లైస్‌తో ఆపలేము కదా! ఫలితంగా.. వేగంగా బరువు పెరిగిపోతారు. రిఫైన్డ్ ఫ్లోర్‌తో తయారు చేయడంతో పిజ్జా చాలా హెవీగా ఉంటుంది. ఏ పని చేయలేకపోతాము. అయితే.. పిజ్జాని అప్పుడప్పుడు తినడంలో తప్పు లేదు.కానీ దానిని ఎక్కువగా తినడమే సమస్య! అప్పుడప్పుడు క్వాంటిటీ తగ్గించి తినండి.

# బేబీ కార్న్ తింటే ఇన్ని లాభాలా..?

## తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..

బేబీ కార్న్ రుచికరమైన, పోషకమైన ఆహారం. ఇది పూర్తిగా ఆకులతో చుట్టబడినందున పురుగుమందుల ప్రభావాల ఉండదు. బేబీ కార్న్‌లో భాస్వరం పుష్కలంగా లభిస్తుంది. అంతే కాకుండా కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కాల్షియం, ఐరన్, విటమిన్లు కూడా ఇందులో లభిస్తాయి. కొలెస్ట్రాల్ లేకుండా, ఫైబర్ పుష్కలంగా ఉండటం వలన ఇది తక్కువ కేలరీల ఆహారం. ఇది గుండె రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బేబీ కార్న్‌లో లుటీన్, జియాక్సంతిన్ వంటి అవసరమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని సరైన రీతిలో నిర్వహించడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. బేబీ కార్న్‌లోని పొటాషియం మరియు ఫైబర్ కలయిక రక్తపోటును నియంత్రించడంలో, హృదయ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. బేబీ కార్న్ అనేది యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్. ఇది రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన బూస్ట్‌ని ఇవ్వడం ద్వారా అనారోగ్యం నుండి శరీరం రక్షణకు మద్దతు ఇస్తుంది. బేబీ కార్న్ మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాల యొక్క గొప్ప మూలం. బేబీ కార్న్ డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారికి బేబీ కార్న్ దివ్యౌషధం. బేబీ కార్న్‌లోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియలో సహాయపడుతుంది. సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. మీరు స్థూలకాయం సమస్యతో సతమతమవుతున్నట్లయితే బేబీ కార్న్ తప్పనిసరిగా తినాలి. బేబీ కార్న్ చర్మానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. నిజానికి, విటమిన్ సి బేబీ కార్న్‌లో పుష్కలంగా లభిస్తుంది. ఇది కాకుండా, బేబీ కార్న్‌లో ఉండే పోషకాలు చర్మ కణాలను పునరుజ్జీవింపజేస్తాయి. మీ చర్మం మృదువుగా కనిపిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గాలంటే బేబీ కార్న్ తినాలి. నిజానికి, బేబీ కార్న్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది.



# కొత్తపల్లి మండల ఆర్ ఎం పి, పి ఎం పి నూతన కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్ టౌన్, ఆగస్టు9(ది క్రైమ్ న్యూస్):** కొత్తపల్లి మండల ఆర్ ఎం పి, పి ఎం పి మండల నూతన కార్యవర్గంను మండల అధ్యక్షులు యూనియన్ ఫౌండర్ కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో హాజరయిన ఆర్ ఎం పి, పి ఎం పి సభ్యుల సమక్షంలో ఎన్నికల అధికారిగా ఉండి మల్కాపూర్ లోని ఆర్ ఎం పి, పి ఎం పి కార్యాలయంలో నిర్వహించారు, సభ్యుల ఏకాభిప్రాయంతో అధ్యక్షులుగా సంపతి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకట రమణాచారి, ట్రెజరర్ గా పర్లపల్లి రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,మిగితా కార్యవర్గ సభ్యులను వచ్చేనెలలో ఎన్నుకొని ప్రమాణం స్వీకారం కార్యక్రమం ఉంటుందని యూనియన్ ఫౌండర్ కొమ్ము గణేష్ తెలిపారు, ఈయొక్క కార్యక్రమంలో సింహాచలం మారుతీ, కాంరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఎనగందుల సురేష్,వడ్లకొండ నరేష్ గౌడ్, మంగు రామచంద్రు, ఆర్ ఎం పి, పి ఎం పి కొత్తపల్లి మండల సభ్యులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ప్రజల సమస్యపై నిరంతరం యువత ముందుకు సాగాలి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి



**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి యువజన కాంగ్రెస్ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు సూరంశెట్టి కిషోర్ చావా వేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు మరింత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందుల పవన్ మండల ఉపాధ్యక్షులు సాలిక సురేష్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఆవుల మురళిలి, యేసుపోగు సుధీర్ దోర్నాల సాయి షేక్ బాజీ వాల్మీకి పవన్ కొప్పుల భరత్ రెడ్డి కత్తి పుల్లారావు పోచేపల్లి గోపి సుభాష్ జువాజీ రాకేష్ కట్టారపు శివ జడ గోపి షేక్ జానీ షేక్ జాంగిర్ నకిరికంటి గోవిందు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు కుంకుమ పువ్వు తీసుకుంటే.. కేవలం 8 వారాలలో ఈ మార్పు చూడోచ్చు!



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలా దినుసు ఏదంటే టక్కున గుర్తొచ్చేది కుంకుమపువ్వు. ఈ పువ్వు ఉత్పత్తికి సాగు చేసే విధానం కారణంగా, కుంకుమపువ్వు ధర అత్యధికంగా ఉంటుంది. నిజానికి.. ఇతర మసాలా దినుసుల కంటే కుంకుమపువ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఎక్కువ. అవేంటో తెలుసుకుందాం.. కొన్నిసార్లు కోపం రావడం, కొన్నిసార్లు ఏడవడం.. ఇలాంటి మానసిక కల్లోలం తరచుగా రావడం అస్సలు మంచిది కాదు. ఈ పరిస్థితిలో కుంకుమపువ్వు సహాయం తీసుకోవచ్చు. కుంకుమపువ్వు మనస్సును ఆరోగ్యంగా ఉంచుతుందని, డిప్రెషన్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆందోళనను తగ్గించడంలోనూ కుంకుమ పువ్వు సహాయపడుతుంది. కుంకుమపువ్వులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కుంకుమపువ్వు తినడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఆహారంలో కుంకుమపువ్వును తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా కుంకుమపువ్వు మహిళల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రీ-మెన్స్ట్రువల్ సిండ్రోమ్ సమస్యకు కుంకుమపువ్వు మేలు చేస్తుంది. అంటే రుతుక్రమం రాకముందే కలిగే మానసిక, శారీరక అనారోగ్యాన్ని కుంకుమపువ్వు దూరం చేస్తుంది. కాలు నొప్పి, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలను నియంత్రిస్తుంది. రోజూ కుంకుమపువ్వు కలిపిన టీ లేదా పాలు తాగడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. కుంకుమపువ్వు ఆకలిని అణిచివేసి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ మసాలాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఊబకాయాన్ని నివారిస్తాయి. జీవక్రియ రుగ్మతలను తొలగిస్తాయి. కుంకుమపువ్వు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కుంకుమపువ్వులోని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె సమస్యలను నివారించడానికి ఆహారంలో కుంకుమపువ్వు తీసుకోవచ్చు. రోజువారీ ఆహారంలో కొద్దిగా కుంకుమపువ్వు తీసుకుంటే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కుంకుమపువ్వు కేవలం 8 వారాలలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. కుంకుమపువ్వు టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,




ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు



ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



# వ్యాపారం

## పర్యాటకులకు శుభవార్త..
## ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇది తాగితే

# ఆ సమస్యలన్నీ మటాష్



రోజూ మన డైట్‌లో అల్లం భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం మీ టీతో పాటు ఆహారం రుచిని పెంచుతుంది. అయితే మీరు ఎప్పుడైనా అల్లం నీళ్లు తాగారా? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అల్లం నీరు తాగడం సులభమైన మార్గం. ఆయుర్వేదంలో అల్లం ఔషధ గుణాలకు ప్రసిద్ధి. పురాతన వైద్యంలో అల్లం అనేక వ్యాధులను నయం చేయడానికి ఒక మూలికగా ఉపయోగించారన్న విషయం తెలిసిందే కదా..! అల్లంలో శరీరానికి అవసరమైన విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, క్రోమియం వంటి పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా



ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగితే అల్లం వల్ల కలిగే ప్రయోజనాలన్నీ శరీరానికి అందుతాయి. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం 1. బరువు తగ్గుతారు ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కొవ్వును వేగంగా కరిగించడంలో సహాయపడుతుంది. మీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఉపయోగపడుతుంది 2. షుగర్ బాధితులకు ప్రయోజనకరం: ఖాళీ కడుపుతో అల్లం నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే, రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉంటుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. 3. చర్మానికి మేలు చేస్తుంది: అల్లం నీరు శరీరంలో పేరుకుపోయిన మురికి, టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. చర్మంపై దద్దుర్లు, మొటిమలు, ముడతలు వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తాన్ని సహజంగా శుద్ధి చేయడంలో యూజ్ అవుతుంది 4. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలు దూరం : అల్లం శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అల్లం వాపును కలిగించే సూక్ష్మజీవులు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. 5. పొట్టకు మేలు చేస్తుంది: ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీని కారణంగా, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలను తొలగించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అదనంగా, అల్లం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీని వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది.

## ఇదేం చేస్తుందిలే అని చీప్‌గా చూడకండి..

### ఆ సమస్యలకు పవర్‌ఫుల్ వెపన్.. డైలీ జ్యూస్ తాగితే..



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించాలని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే దుంపల్లో బీట్‌రూట్ ఒకటి.. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాస్తవానికి బీట్ రూట్‌ను సలాడ్‌గా తీసుకుంటారు. కొందరు బీట్ రూట్ మామూలుగా తింటే.. మరికొందరు జ్యూస్ చేసుకుని తాగుతారు. బీట్‌రూట్‌లో ఐరన్, సోడియం, సెలీనియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం అనేక వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది.. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా కొవ్వు మొదలైన వాటిని తగ్గించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకే బీట్ రూట్ ను తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు. బీట్ రూట్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. బ్లడ్ ప్రెజర్ కంట్రోల్: బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో నైట్రేట్ ఉండటం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బరువు నియంత్రణ: బీట్‌రూట్ రసంలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల రోజంతా శరీరానికి శక్తి లభిస్తుంది. కాలేయానికి మేలు చేస్తుంది: బీట్‌రూట్‌లోని బీటైన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కాలేయంలో కొవ్వు ఆమ్లాలు పేరుకుపోకుండా చేస్తుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: బీట్‌రూట్‌లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కండరాలు, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది: బీట్‌రూట్ రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే శరీరంలో ప్లాస్మా నైట్రేట్ స్థాయిలను పెంచుతుంది. ఇది శరీరం స్టామినాను పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది: బీట్‌రూట్ రసంలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది క్యాన్సర్ ప్రమాదం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.



## వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..? డేంజర్ జోన్ నుంచి బయటపడాలంటే ఇలా చేయండి



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: శరీరంలో విటమిన్లు, ఖనిజాలు ఉండటం చాలా ముఖ్యం. వీటి లోపం వల్ల అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు, చాలా బలహీనత ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు ఆహారంలో దానిమ్మను చేర్చుకుంటే చాలా మంచిది.. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

## గుడ్లలో కంటే ఎక్కువ ప్రొటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..



శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రోటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..



ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

## ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..?

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com